ప్రజాశక్తి

మంగళవారం 17 జనవరి 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

సంక్రాంతి సంబరాల్లో బాపట్ల, ప్రకాశం జిల్లాల ఎస్‌పిలు, కలెక్టర్లు

ఊహాగానాలకు దగ్గుబాటి తెర

- డబ్బుతో ముడిపడిన రాజకీయాలకు తాము సరిపోమని ప్రకటన
- తనతో పాటు కుమారుడు హితేష్ రాజకీయాలను వీడుతున్నట్లు వెల్లడి

దగ్గుబాటి వెంకటేశ్వరరావు, దగ్గుబాటి హితేష్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

గత కొంతకాలంగా సాగుతున్న వివిధ రకాల ఊహాగానాలకు మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు తెరదించారు. డబ్బుతో ముడిపడి ఉన్న రాజకీయాలకు తాము సరిపోమని తెలిపారు. డబ్బుతో రాజకీయం చేయడం తమకు అలవాటు లేదన్నారు. నేటి రాజకీయాలకు తాము సరిపోమని, అందువలన తాను, తన కుమారుడు హితేష్ రాజకీయాలను వీడుతున్నట్లు ఆయన ప్రకటించారు. బాపట్ల జిల్లా ఇంకొల్లులో నిర్వహిస్తున్న ఎన్‌టిఆర్ శత జయంతి ఉత్సవాలలో పాల్గొన్న దగ్గుబాటి ఈ ప్రకటన చేశారు. ఇంకొల్లుతో తనకున్న అనుబంధంతో ఇక్కడ రాజకీయంగా తన మనసులోని మాట చెబుతున్నానన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 5 సార్లు ఎమ్మెల్యేగా, ఎంపీగా, మంత్రిగా పని చేసిన తాను తృప్తిగా ఉన్నానన్నారు. గత ఎన్నికల సమయంలో తన కుమారుడు హితేష్ రాజకీయరంగ ప్రవేశం కోసం ప్రయత్నం చేశామని, అది ఫలించలేదన్నారు. గత ంలో రాజకీయాలకు, ప్రస్తుత రాజకీయాలకు పొంతన లేదని, అందుకే హితేష్, తాను రాజకీయాల నుంచి పూర్తిగా వైదొలుగుతున్నట్లు తెలిపారు. గత కొంతకాలంగా ప్రస్తుత రాజకీయాలను పరిశీలిస్తున్న హితేష్ కూడా ఇదే అభిప్రాయంతో ఉన్నాడని దగ్గుబాటి తెలిపారు.

గత ఎన్నికల్లో పర్చూరు నుంచి వైసిపి తరపున తన కుమారుడు హితేష్‌ను ఎన్నికల బరిలో నిలపాలని దగ్గుబాటి భావించారు. అయితే నామినేషన్ల నాటికి హితేష్‌కు భారత పౌరసత్వం ఖరారు కాక పోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో పర్చూరు నుంచి పోటీచేసిన దగ్గుబాటి ఓటమి పాలయ్యారు. అప్పటి నుంచి రాజకీయాలకు, వైసిపికి దూరంగా ఉన్నారు. ఏడాదిన్నర కాలంలో ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో దగ్గుబాటి కుమారుడు పర్చూరు లేదా చీరాల అసెంబ్లీ నుంచి టిడిపి తరఫున పోటీచేస్తారన్న ప్రచారం ఉంది. పర్చూరు నుంచి టిడిపి ఎమ్మెల్యేగా ఉన్న ఏలూరి సాంబశివరావును నర్సరావుపేట నుంచి ఎంపీ అభ్యర్థిగా పోటీలో నిలుపుతారని, ఇక్కడ హితేష్ పోటీచేస్తారన్న ప్రచారం ఉంది. ఇటీవల వైసిపి పర్చూరు ఇన్‌ఛార్జిగా ఆమంచి కృష్ణమోహన్‌ను పార్టీ అధినేత జగన్ ప్రకటించారు. ఈ నెల 13న ఆమంచి వైసిపి ఇన్‌ఛార్జిగా భాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలో ఎలాంటి రాజకీయాల ప్రస్తావన ఉండని ఎన్‌టిఆర్ శత జయంతి ▶ 2లో

ఘనంగా సంక్రాంతి సంబరాలు

పాల్గొన్న బాపట్ల, ప్రకాశం జిల్లాల కలెక్టర్లు, ఎస్‌పిలు

పూజలు నిర్వహిస్తున్న ప్రకాశం, బాపట్ల జిల్లాల కలెక్టర్లు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రకాశం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి, కనుమ పండుగను పురస్కరించుకొని ప్రకాశం జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్, బాపట్ల జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి సంప్రదాయ బద్ధంగా సంక్రాంతి వేడుకలను జరుపుకొన్నారు. ఈ వేడుకలలో ప్రకాశం జిల్లా ఎస్‌పి మల్లిక గర్గ్, బాపట్ల జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ దంపతులు కూడా తమ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.

రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

- 26న ఒంగోలులో ట్రాక్టర్ల ర్యాలీ
- అఖిల భారత కిసాన్ సంస్థ జాతీయ అధ్యక్షుడు రావుల వెంకయ్య

మాట్లాడుతున్న రావుల వెంకయ్య

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రధాని నరేంద్ర మోడీ రైతు సంఘాల నేతలకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అఖిల భారత కిసాన్ సంస్థ జాతీయ అధ్యక్షుడు రావుల వెంకయ్య డిమాండ్ చేశారు. ఈనెల 26న ఒంగోలులో నిర్వహిస్తున్న ట్రాక్టర్ల నిరసన ర్యాలీని జయప్రదం చేయాలని ఆయన కోరారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా రైతు సంఘాల సన్నాహక సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రావుల వెంకయ్య మాటా ్లడుతూ ఉత్తర భారతదేశం హర్యానాలోని జుండ్ కేంద్రంగా ఈనెల 26న లక్ష ట్రాక్టర్లతో నిరసన ర్యాలీ రైతు సంఘాలు నిర్వ హిస్తున్నట్లు తెలిపారు, అదే స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో రైతులు ట్రాక్టర్ ర్యాలీలను నిర్వహించి జయప్రదం చేయాలని కోరారు. మూడు వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ కేంద్రంగా 5,405 రైతు సంఘాలు ఆధ్వర్యంలో ఏడాది పాటు నడిచిన ఉద్యమం చారిత్రాత్మకమన్నారు. ఈ ఉద్యమాన్ని ప్రపంచం గుర్తించిందని, ఐక్యరాజ్యసమితి తమ మద్దతును ఇచ్చిందన్నారు. చివరకు సుప్రీంకోర్టు కూడా కొన్ని రోజులపాటు రైతాంగ ఉద్యమాన్ని ఆపివేయాలంటూ పదేపదే కోరిందన్నారు. చివరకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ భారత జాతికి క్షమాపణలు చెబుతూ మూడు చట్టాలను రద్దు రద్దు చేశారన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ రాతపూర్వకంగా ప్రధాని మోడీ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయనందుకు నిరసనగా ఈనెల 26న ట్రాక్టర్ల నిరసన ర్యాలీ జరుగు తుందన్నారు. ఈ ర్యాలీలో రైతులు, రైతు కూలీలు, కౌలు రైతులు, పట్టణాలలోని అల్పాదాయ వర్గాలు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలన్నారు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను భాగమైన స్వామినాథన్ సిఫార్సులకు చట్టబద్ధం చేయాలన్నారు. విద్యుత్ సవరణ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. మాండూస్ తుఫాన్ తో ప్రకాశం జిల్లాలో 11,000 ఎకరాలలో పొగాకు పంట దెబ్బతిందన్నారు. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వంతోపాటు, పొగాకు బోర్డు గుర్తించిందన్నారు. బోర్డు వద్ద రైతులకు సంబంధించిన రూ.635 కోట్లు నగదు ఉందని, విపత్తు సమయంలో కేంద్రం వెంటనే స్పందించి బోర్డు ద్వారా పొగాకు రైతులకు పరిహారం అందించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలోని వెలుగొండ ▶ 2లో

పండుగలతో ప్రజల మధ్య ఐక్యత

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

మాట్లాడుతున్న వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి-పొదిలి

తెలుగు వారి పండుగలు ప్రజల మధ్య ఐక్యతకు దోహదపడాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలోని కాటూరివారి పాలెంలో గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఆదివారం సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతికి ఓ ప్రత్యేక స్థానం ఉందని, ఇది ప్రత్యేకంగా రైతుల పండగ అని తెలిపారు. పండిన పంటలు చేతికి వచ్చి కుటుంబ సభ్యులు, కొత్త అల్లులుతో సాంప్రదాయ బద్దంగా జరుపుకుంటున్న పండుగలను ప్రజలు ఐక్యతగా నిర్వహించుకోవాలన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న ఆర్థిక సమస్యలతో కుటుంబాలు ఒంటరిగా మారుతున్నట్లు తెలిపారు. ఇది ప్రజల సామాజిక భద్రతకు మంచిది కాదన్నారు. ప్రతి గ్రామంలో సంక్రాంతి సంబరాలు విస్తృతంగా నిర్వహించడం ద్వారా ప్రజల మధ్య ఐక్యతను ఎంపొందించాలన్నారు. ప్రస్తుతం వ్యవసాయం సంక్షోభంలో కూరుకు పోతుందన్నారు. ప్రకృతి వైపల్యాలు, పాలకుల నిర్లక్ష్యంతో గిట్టుబాటు ధరలు లేక అప్పులపాలై రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతుండటం శోచనీయమన్నారు. పొదిలి ప్రాంత ప్రజలకు సాగునీరు, తాగునీరు అందించేందుకు పాలకులు బాధ్యతాయుతంగా వ్యవ హరించాలన్నారు. ఆధునికత పేరుతో అంతరించి పోతున్న ప్రజా కళలను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. నంతరం శ్రీనివాసరావును గ్రామస్తులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద మాకినేని వెంకట రమణయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం. రమేష్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ అబ్దుల్ హై, జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి గురుస్వామి, జెవివి పొదిలి డివిజన్ మాజీ అధ్యక్షుడు తోట శ్రీనివాసులు, చాగంటి వెంకట కృష్ణారావు, శ్రీరామం కోటేశ్వరరావు, రైతు సంఘం నాయకులు గంధం నరసింహారావు, కాటూరి శేషగిరి, కాటూరి వెంకటేశ్వర్లు, చాగంటి కృష్ణ, వెంకట రావు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఊహాగానాలకు దగ్గుబాటి తెర

(మొదటి పేజీ తరువాయి)

ఉత్సవాలలో దగ్గుబాటి వెంకటేశ్వరరావు తనకు తానుగా రాజకీయాల విరమణ ప్రకటన చేయడం, తనతో పాటు కుమారుడు హితేష్ రాజకీయాల్లో నుంచి తప్పు కుంటున్నట్లు ప్రకటించడం పర్చూరు, చీరాల నియోజకవర్గాల్లో చర్చ నీయాంశమైంది. గత ఎన్నికల సమయం నుంచి ఆమంచి, దగ్గుబాటి కలసి రాజకీయ ప్రయాణం చేస్తూ వచ్చారు. ఇద్దరి మధ్య మంచి సంబంధ బాంధ˘వ్యాలున్నాయి. పర్చూరులో రాజ కీయా లతో సంబంధం లేకుండా దగ్గుబాటిని అనుసరించే అనుచరగణం ఉన్నారు. ప్రస్తుతం ఆమంచి కృష్ణ మోహన్ వైసిపి పర్చూరు ఇన్‌ఛార్జిగా నియమితులైన నేపథ్యంలో దగ్గుబాటి అనుచరులు రానున్న ఎన్నికల్లో హితేష్ పర్చూరు నుంచి పోటీ చేస్తే ఎలా అన్న డైలమాలో ఉన్నారు. తాము ఇప్పుడు ఆమంచితో వెళ్లాలా లేక కొంత కాలం వేచి ఉండాలా అన్న సందిగ్ధంలో ఉన్నారు. ఇలాంటి నేపథ్యంలో రాజకీయంగా తమ ఆలోచన ఏమిటనే విషయం గురించి దగ్గుబాటి స్పష్టత ఇచ్చినట్లు భావిస్తున్నారు. దగ్గుబాటి అను చరులుగా ఉన్న వారు తమకు అనుకూలమైన రాజకీయ వైఖరి తీసుకునేందుకు ఈ ప్రకటన దోహదప డుతుందని వారు భావిస్తున్నారు. దగ్గుబాటి, ఆయన కుమారుడు హితేష్‌లు గత కొంతకాలంగా రాష్ట్ర భవిష్యత్ రాజకీయ పరిస్థితుల గురించి వాకబు చేస్తూ వచ్చినట్లు తెలుస్తోంది. ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతున్నట్లు, ప్రతిపక్షాలకు అనుకూలంగా ఉన్నట్లు తమ పరిశీలనలో తేలినట్లు వెల్లడయింది. అలాంటి పరిస్థితుల్లో తమ కుటుంబం నుంచి టిడిపి తరపున ఎన్నికల బరిలో దిగితే పర్చూరు లేదా చీరాల నుంచి పోటీ చేయాలి. చంద్రబాబు తమను పావుగా మరోసారి వాడే వీలు లేకుండా ఇలాంటి నిర్ణయానికి వచ్చినట్లు భావిస్తున్నారు. దీంతో పాటు డబ్బుతో ముడిపడి ఉన్న ఎన్నికల్లో పోటీ చెయ్యడం ఎందుకు అనే ఆలోచన చేసినట్లు తెలుస్తోంది. రాజకీయాలకు దగ్గుబాటి స్వస్తి చెప్పడం వరకు ఎలాంటి అనుమానాలు లేవు కాని హితేష్ కూడా రానున్న కాలంలో రాజకీయాలకు దూరంగా ఉంటాడా అన్న విషయమై సందేహాలు ఉన్నాయి. ఎమ్మెల్యే అభ్యర్థిగా కాకున్నా ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తారనేది అత్యధికుల భావనగా ఉంది. ఎమ్మెల్యే ఓట్లతో పాటు ఎంపీ అభ్యర్థికి ఓట్లు పడతాయి. అధికార పక్షంపై వ్యతిరేకత ఉన్నప్పుడు గెలుపు కూడా సునాయాసం అవుతుందని భావిస్తున్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపిల మధ్య ప్రత్యక్షంగా లేక పరోక్షంగా అయిన ఎన్నికల ఒప్పందం కుదురుతుందని భావిస్తున్నారు. ఇలాంటి నేపథ్యంలో పురంధేశ్వరి బిజెపి తరపున పోటీ చేసినా హితేష్ టిడిపి తరపున పోటీ చేసేందుకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని దగ్గుబాటి అనుయాయులు భావిస్తున్నారు.

రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రాజెక్ట్ నిర్వాసితులకు రూ. 1200 కోట్లు వెంటనే మంజూరు చేసి సెప్టెంబర్ నాటికి వెలుగొండ ప్రాజెక్టు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ మాబు మాట్లాడుతూ చారిత్రాత్మక ఉద్యమాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలివిగా విరమింపచేశామని అను కుంటుందని, రైతాంగ ఉద్యమం తాత్కాలిక విరమణ మాత్రమేనని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పెంట్యాల హనుమంతరావు మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసేంతవరకు ఈ ఉద్యమం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు, ఎపి రైతు సంఘం ప్రధాన కార్యదర్శి వడ్డె హనుమాన్ రెడ్డి, ఆచార్య రంగా కిసాన్ సంస్థ ప్రధాన కార్యదర్శి చుంచు శేషయ్య, జనసేన పార్టీ రైతు విభాగం నాయకులు పసుపులేటి హరి పాల్గొన్నారు.

19న మండల సమావేశం

ప్రజాశక్తి- మద్దిపాడు

మద్దిపాడు మండల సర్వసభ్య సమావేశం ఈనెల 19న ఉదయం 10.30 గంలకు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ వై. శ్రీనివాసరావు తెలిపారు. ఎంపిపి వాకా అరుణ అధ్యక్షతన నిర్వహిస్తున్న ఈ సమావేశానికి మండల పరిధిలోని అన్ని శాఖల అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచులు హాజరు కావాలని ఎంపిడిఒ కోరారు.

తండ్రి చేతిలో తనయుడు హతం

ప్రజాశక్తి-చీమకుర్తి

మండలంలోని బూసురపల్లిలో పచ్చాకు కూలి పనికి వచ్చిన జొన్నలగడ్డబాబు తన కుమారుడు జొన్నలగడ్డ సునీల్(26)ను బండరాయితో హత్య చేశాడు. పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం జొన్నలగడ్డ బాబు, అతని భార్య మార్తమ్మ, కుమారుడు సునీల్ పచ్చాకు కూలీ పనుల కోసం వచ్చారు. వీరిది గుంటూరు జిల్లా మాప్పాళ్ళ మండలం దేవర్లపాడు. జొన్నలగడ్డ బాబు మద్యానికి బానిసై భార్య మార్తమ్మతో గత 15ఏళ్ళుగా గొడవపడుతూ ఉన్నాడు. అసభ్య పదజాలంతో దూషించేవాడు. నెల రోజుల క్రితం జొన్నలగడ్డ బాబు కుటుంబం పచ్చాకు పనుల నిమిత్తం బూసరపల్లి వచ్చారు. ఈనెల 14వ తేదీన కూడా జొన్నలగడ్డ బాబు మద్యం మత్తులో తన కుమారుడు సునీల్‌తో

గొడవపడ్డాడు. సొంతూరు వెళ్ళేలోపు చంపుతానని బెదిరించాడు. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి బూసర పల్లిలోని నల్లపాటి వెంకటరావు కొష్టంలో సునీల్ నిద్రిస్తుం డగా, నిందితుడు జొన్నలగడ్డ బాబు బండరాయితో బలంగా సునీల్ తలపై మోదడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సోమవారం ఉదయం తల్లి మార్తమ్మ తన కుమారుడు రక్తం మడుగులో కుమారుడు సునీల్ పడి ఉండడాన్ని చూసి బోరున విలపించింది. ఈమేరకు స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. తన భర్తే నిందితుడని తెలిపింది. స్థానిక ఎస్ఐ వి ఆంజనేయులు సంఘటనా స్థలాన్ని సందర్శించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ ఆంజనేయులు

పొగాకు రైతు ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మాండూస్ తుపాన్‌కు నష్టపోయిన పొగాకు రైతులను ఆదుకోవాలని ఈనెల 19న జరిగే పొగాకు రైతుల దర్నాను జయప్రదం చేయాలని రైతుసంఘం జిల్లా ఉపాదక్షులు పెంట్యాల హనుమంతరావు పేర్కొన్నారు. సోమవారం మండలం లోని చీర్వానుప్పలపాడులో పొగాకు రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ మాండూస్ తుపాన్ ప్రభావంతో పొగతోటలు పూర్తిగా దెబ్బతినడంతో భారీగా నష్టపోయారన్నారు. ఫలితంగా తోటలు పీకివేసి మరలా నారు కొనుగోలు చేసి తిరిగి వ్యవసాయం చేపట్టారన్నారు. దాంతో అధిక భారం పడిందన్నారు. ఈ నేపథ్యంలో నష్టపోయిన రైతాంగాన్ని ఎకరానికి రూ.25 వేలు నష్టపరిహారం అందించి ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. అదేవిధంగా రుణాలు రీషెడ్యూల్ చేసి తిరిగి వడ్డీలేని రుణాలు అందచేయాలన్నారు. ఈ డిమాండ్స్ పరిష్కారం కోసం 19న జరిగే ధర్నాలో ప్రతి రైతు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా నాయకులు జె జయంతి బాబు, ఎస్‌కె మాబు, టి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బండలాగుడు పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-కొత్తపట్నం

పోటీలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాలినేని

సంక్రాంతి పండుగ సందర్భంగా మండల పరిధిలోని పాదర్తి గ్రామంలో ఎడ్లకు బడలాగుడు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసులురెడ్డి సోమవారం ప్రారంభించారు. తొలుత వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా భారీ గజమాలతో బాలినేనికి పాదర్తి గ్రామస్తులు స్వాగతం పలికారు. అనంతరం క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన సభను ఉద్దేశించి బాలినేని మాట్లాడుతూ సంక్రాంతి పురస్కరించుకొని ప్రతి గ్రామాలలో క్రీడలు వేడుకగా జరుపు కుంటున్నట్లు తెలిపారు. ఇది చాలా సంతోషం సంతోషించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి కట్టా సౌజన్య, ఎంపిపి లంకపోతు అంజిరెడ్డి, జడ్‌పిటిసి సైకం శారద, వైసిపి మండల అధ్యక్షుడు ఆళ్ల రవీంద్రారెడ్డి, నిర్వాహకులు మూగ బాలాజీ, కట్టా శేఖర్, పాదర్తి మాజీ సర్పంచి మూగ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచి ఆంజనేయులు ఆర్‌ఎంపి వైద్యులు డాక్టర్ రాఘవ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-వేటపాలెం

బండ్ల బాపయ్య హైస్కూల్లో పదో తరగతి చదువుకున్న 1988-89 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసుకున్న హదయ వెల్ఫేర్ అసోసియేషన్ 15 వార్షికోత్సవం కనకనాగవరపమ్మ దేవస్థాన ప్రాంగణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యవర్గ ఎన్నిక జరిగినది ప్రెసిడెంట్‌గా నన్నపనేని సునీల్, వైస్ ప్రెసిడెంట్‌గా బొడ్డు శివయ్య, జాయింట్ సెక్రటరీ పత్తిపాటి భాస్కర్, జనరల్ సెక్రటరీగా గుగ్గిలం శ్రీహరి, ఆర్గనైజర్ అండ్ ట్రెజరర్‌గా పేరిసెట్ల బ్రహ్మయ్యలను ఎన్నుకున్నారు. అనంతరం బొడ్డు బాబురావు, బొడ్డు శీను, అలహరి పార్థసారథి, గుత్తి రవి కుమార్, నన్నపనేని సునీల్‌కు సన్మానం నిర్వహించారు. ఇంకా మరిన్ని మంచి సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తామని కొత్తగా ఎన్నికైనవారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మధు సబ్జా కృష్ణ, దోగుపర్తి మల్లికార్జునరావు, దేవన దుర్గేష్, ధర్మ కిషోర్, బైన నందకుమార్, బిఎస్ నాగేశ్వరరావు, వల్లంపట్ల సురేష్, పి రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పర్చూరు నుంచి ఆమంచి గెలుపు తథ్యం

ప్రజాశక్తి-పర్చూరు

వచ్చే ఎన్నికల్లో పర్చూరు నియోజకవర్గం నుంచి ఆమంచి కృష్ణమోహన్ గెలుపు తథ్యమని వైసీపీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దాసరి వెంకట్రావు అన్నారు. ఆయన మాట్లాడుతూ పర్చూరు అసెంబ్లీ నియోజకవర్గానికి వైసిపి ఇన్‌ఛార్జిగా ఆమంచి కష్ణమోహన్‌ను నియమించడాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు బలంగా ఆమోదించారన్నారు. పర్చూరు నియోజకవర్గ కాపు, బిసి, ఎస్సి, ఎస్టీ, మైనార్టీ నాయకులు, ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఆమంచి గెలుపు కోసం అందరూ కృషి చేయాలన్నారు.

వేణుగోపాలస్వామి తెప్పోత్సవం

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండల పరిధిలోని ఉప్పుగుండూరు ఊరచెరువులో వేణుగోపాల స్వామి ఆళ్వారాజుల దేవస్థానం వేణుగోపాల స్వామి తెప్పోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి దివి శ్రీధర్‌బాబు, పెంట్యాల శ్రీను, శ్రీనివాసప్రసాదు, సురేష్ బాబు, పేరాల చెన్నకేశవులు, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు. **పర్చూరు :** పర్చూరు మండలం చెరుకూరులో శ్రీ త్రివిక్రమ అగస్తేశ్వర స్వామి దేవస్థానంలో సంక్రాంతి సందర్భంగా స్వామి వారికి తెప్పోత్సవం నిర్వహించారు. విద్యుత్ దీపాల అలంకరణతో తెప్పను బాజా భజంత్రీల నడుమ నిర్వహించారు. అనంతరం స్వామివార్లను భక్తులు దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి నాగయ్య ఆధ్వర్యంలో ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

పర్చూరులో తెప్పోత్సవం దృశ్యం

దావా సమను
మహారాజశ్రీ చీరాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
O.S.No :398/2021
బిట్వీన్
షేక్ రెహానా వగైనా ....వాదులు
వర్సెస్
షేక్ సుభాని .... ప్రతివాది
టు
షేక్ సుభాని, S/o గుళ్ళాపల్లి హుస్సేన్
డోర్‌నెం : 1-51, కొమ్మూరు
కాకుమాను మండలం
పై నెంబరు దావాను వాదులు ప్లెయింటు పరిహారం నిమిత్తం ప్రతివాది అయిన నీపై దాఖలు చేసినారు. సదరు దావాలో నీకు దావా సమన్లు జారీ నిమిత్తం ది.19-01-2023వ తేదీకి వాయిదా అయిఉన్నది. సదరు విషయమై నీకు ఏవిధమైన ఆక్షేపణలుంటే ఎడల సదరు వాయిదారోజు ఉదయం 10.30 నిమషములకు పై కోర్టువారి ఎదుట స్వయముగా గాని న్యాయవాది గారి ద్వారా గాని హాజరై నీ అక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల నీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని తెలియ పరచటమైనది.
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
ఇట్లు
పుల్లెల హరిబాబు
న్యాయవాది, కొత్తపేట,చీరాల
సెల్ : 9948320308

సందట్లో సడేమియా

సంక్రాంతి సందర్భంగా కోడి పందేలు, జూదాల జోరు

ప్రజాశక్తి-భట్టిప్రోలు

సంక్రాంతి పండుగ సందర్భంగా బాపట్ల జిల్లా భట్టిప్రోలు మండలం పల్లెకోన గ్రామంలో గత నాలుగు రోజులుగా కోడిపందాలు జోరుగా నిర్వహిస్తున్నారు. పేకాట, గుండాట, లోన బైట, కోత ముక్క లాంటి జూదాలు యథేచ్ఛగా సాగాయి. మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా జరిగాయి. మద్యం విక్రయాలు విచ్చలవిడిగా అమ్మకాలు జరిగాయి. ముఖ్యంగా జూదరును ఆకర్షించేందుకు ఎక్కువ కోడిపందాలు గెలుపొందిన వారికి రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్ గిఫ్టుగా ఇస్తామని ప్రకటించడంతో ఆయా ప్రాంతాల నుంచి పందెం రాయుళ్లు అధిక సంఖ్యలో తరలివచ్చారు. రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావు, మంత్రి నాగార్జున తదితరులు పందాలను తిలకించారు. ఈ బరిలో కోట్ల రూపాయలు చేతులు మారాయి.

కర్లపాలెం: బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం శీలంవారిపాలెం, కప్పలవారిపాలెం గ్రామాలలో కోడి పందాల స్థావరాలపై ఎస్ఐ శివయ్య మెరుపుదాడులు నిర్వహించారు. ఐదుగురు జూదరులను అదులోకి తీసుకొని వారి వద్ద నుంచి ఓ కోడి పుంజును స్వాధీనం చేసుకున్నారు.

పిసిపల్లి: ప్రకాశం జిల్లా పిసిపల్లి మండలం ఇర్లపాడు ఎస్‌సి కాలనీ సమీపంలో కోడిపందేలు నిర్వహిస్తున్న ఆరుగురు జూదరులను ఎస్ఐ నాగేశ్వరావు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.56,900 నగదు, నాలుగు కోడిపుంజులు, నాలుగు బైకులు, కోడి కత్తులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. అదేవిధంగా పిసిపల్లి మండలం బట్టుపల్లి గ్రామంలో కోడి పందెం నిర్వహిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ నాగేశ్వరావు తెలిపారు. వారి వద్ద నుంచి రూ.2,280 నగదు, ఓ కోడిపుంజును స్వాధీనం చేసుకున్నటు ఎస్ఐ తెలిపారు.

భట్టిప్రోలు మండలంలో నిర్వహిస్తున్న కోడిపందేలు

కొరిశపాడులో పోలీసుల అదుపులో జూదరులు

యర్రగొండపాలెం: యర్రగొండపాలెం మండలం కొలుకుల పంచాయతీ పరిధిలోని చెన్న రాయునిపల్లి గ్రామ శివారులో కోడిపందేలు ఆడుతున్న ఎనిమిది మంది జూదరులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.13,720 నగదు, మూడు కోడి పుంజులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ గంధం కోటయ్య తెలిపారు.

మేదరమెట్ల: మండలంలోని కోరిసపాడు గ్రామంలో కోడిపందాలు వేస్తున్న ఇద్దరు వ్యక్తులను కొరిసపాడు స్టేషన్ ఎస్ఐ ఎం వెంకటేశ్వర్లు తన సిబ్బందితో సోమవారం దాడి చేసి పట్టుకొని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.510 స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యర్రగొండపాలెం మండలంలో..

కర్లపాలెం మండలంలో..

విద్యుత్ వైర్లు తెగిపడి కౌలు రైతు మృతి

న్యాయం చేయాలని ధర్నా

ప్రజాశక్తి-భట్టిప్రోలు(కొల్లూరు)

మొక్కజొన్న పంట పొలానికి నీళ్ల పెట్టటానికి వెళుతుండగా మార్గమధ్యంలో విద్యుత్ వైరు తెగిపడి ఓ కౌలు రైతు మృతిచెందిన ఘటన సోమవారం కొల్లూరు మండలం కిస్కిందపాలెం గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన కొల్లి వెంకటేశ్వరరావు(46) అదే గ్రామంలో తన మొక్కజొన్న పంట చేనుకు నీళ్ల పెట్టుకునేందుకు బయలుదేరాడు. ఈ క్రమంలో మార్గమధ్యంలో ఉన్న మరో దొండ పందిరి సమీపంలో తన పొలానికి నడుచుకుంటూ వెళుతున్నాడు. దొండ పందిరి సమీపంలో 12 కెవి విద్యుత్ వైరు తెగిపడి ఉంది. దీనిని గమనించకుండా వెళుతున్న వెంకటేశ్వరరావుకు విద్యుత్ సరఫరా ఉన్న వైరు తగిలింది. దీంతో వెంకటేశ్వరరావు శరీరం పూర్తిగా కాలిపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. సమచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, రైతులు విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే కౌలు రైతు మృతి చెందాడని ఆవేదన వ్యక్తం చేశారు. నిరంతరం విద్యుత్ సరఫరా చెక్ చేసుకునే అధికారులు సక్రమంగా విధులు నిర్వహించకపోవటమే మృతికి కారణమని అన్నారు. తక్షణమే మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని లంక గ్రామాల రైతులు రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కొల్లూరు విద్యుత్ ఉపకేంద్రం వద్ద మృతదేహంతో ధర్నా, రాస్తారోకో చేపట్టారు. ఉన్నతాధికారులు వచ్చి మృతుని కుటుంబానికి హామీనివ్వాలని, రూ.20 లక్షల పరిహారం, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వి వెంకట్రామయ్య, టి కృష్ణమోహన్, కౌలు రైతు సంఘం నాయకులు టి సురేష్ తదితరులు ఉన్నారు.

మృతిచెందిన కొల్లి వెంకటేశ్వరరావు

వృద్ధురాలి మెడలోని గొలుసు చోరీ

ప్రజాశక్తి-చెరుకుపల్లి

కిరాణా షాపు నిర్వహిస్తున్న వృద్ధురాలి మెడలో గొలుసు చోరీ చేసిన సంఘటన ఆదివారం రాత్రి గుళ్లపల్లి సెంటర్లో జరిగింది. గుళ్లపల్లి మెయిల్ సెంటర్‌లో కిరాణా షాపు నిర్వహిస్తున్న వాగు వెంకటసుబ్బమ్మ షాపులో కూర్చొని ఉండగా ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తి వచ్చి సుమారు 24 గ్రాములు బరువు ఉన్న బంగారపు గొలుసు బలవంతంగా లాక్కొని పరారయ్యాడు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెరుకుపల్లి పోలీసులు తెలిపారు.

బాధితురాలు వాగు వెంకట సుబ్బమ్మ.

ప్రమాదంలో గాయపడిన వారికి చికిత్స చేస్తున్న వైద్యసిబ్బంది

దొంగతనాలు అరికట్టాలి

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

బాపట్ల మండలం అప్పికట్ల పరిసర గ్రామాల్లో ఇటీవల చోటు చేసుకుంటున్న దొంగతనాలను అరికట్టాలని ఆయా గ్రామస్తులు కోరారు. 20 రోజుల క్రితం గుడిపూడి గ్రామంలోని ఓ ఇంట్లో దొంగలు పడి 8 సవర్ల బంగారం, రూ.20 వేలు డబ్బులు దోచుకెళ్లారు. భర్తీపూడి గ్రామంలో ఒక ఇంట్లో నెల క్రితం పట్టపగలు దొంగలు పడి రూ.70 వేల నగదు దోచుకెళ్లారు. అక్కడే వేరే చోట 4 రోజుల వ్యవధిలో టీవి, ఇన్వెర్టర్, వెండి సామాను, రైస్ కుక్కర్ చోరీకి గురయ్యాయి. తరచుగా ఈ ప్రాంతంలో దొంగతనాలు జరగడం వలన ప్రజలు ఆందోళన చెందుతున్నారు. దొంగతనాలు అరికట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి-పొదిలి

పట్టణంలోని విశ్వనాథపురం పెట్రోల్ బంక్ దగ్గర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. దిచక్ర వాహనంపై వెళ్తున్న కుటుంబ సభ్యులకు ఒక్కసారిగా కుక్క అడ్డురావడంతో మోటార్ బైక్ అదుపుతప్పి కింద పడిపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో మాదాలవారిపాలెం గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన నలుగురికి తీవ్రగాయాలు అయ్యాయి. వెంటనే స్థానికులు 108 వాహనంలో పొదిలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. తీవ్రంగా గాయపడిన దంపతులు, వారి కూతురు, కొడుకులకు సిబ్బంది వైద్యం అందించారు.

బైకులు ఢీకొని వ్యక్తి మృతి

మరొకరికి గాయాలు

ప్రజాశక్తి-కొమరోలు

కొమరోలు మండలంలోని హనుమంత రాయనిపల్లె గ్రామ సమీపంలో జరిగిన రహదారి ప్రమాదంలో రెండు బైకులు ఢీకొనడంతో విషాదం చోటు చేసుకున్నది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన చింతలపల్లె గ్రామానికి చెందిన వెంకటస్వామిని వైద్యశాలకు తీసుకుని వెళ్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మరొక వ్యక్తిని ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

సంఘటనా స్థలం

వాలంటీరు ఆత్మహత్య

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరు మండ లం చెన్నుంభొట్లవారి పాలెంలో దారుణం జరిగింది. గ్రామ వాలంటీర్‌గా పని చేస్తున్న బెజ్జం కెనడి(23) పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. అపస్మారక స్థితిలో పడి ఉన్న కెనడీని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం చీరాల ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు తల్లిదండ్రులు తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల వలన, అప్పులు తీర్చే స్తోమతలేక మనో వేదనకు గురై ఉదయం ఇంట్లోనే పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. చేతికందివచ్చిన కుమారుడు మృతిచెందటంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. పర్చూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బెజ్జం కెనడీ (ఫైల్)

కాలిపోయిన రికార్డులు

పోలీసు స్టేషన్‌లో అగ్ని ప్రమాదం

ప్రజాశక్తి-సిఎస్ పురం

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల స్థానిక పోలీస్ స్టేషన్‌లోని రికార్డుల గది సోమవారం తెల్లవారుజామున దగ్ధమైంది. ఒక్కసారిగా గదిలో మంటలు రావడంతో విధినిర్వహణలో ఉన్న సెంట్రీ గమనించి అగ్నిమాపక కేంద్ర సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఇంతలో చుట్టుపక్కల వారు, పోలీసులు మంటలను ఆర్పి వేశారు. గదిలోని రికార్డ్స్ దగ్ధమయ్యాయి. విషయం తెలుసుకున్న దర్శి డిఎస్పీ నారాయణస్వామిరెడ్డి పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ప్రమాదం జరిగిన తీరును ఎస్ఐ అనిల్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ స్టేషన్‌లోని రికార్డులగదిలో అగ్ని ప్రమాదం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగినట్లు తెలిపారు. పాత రికార్డ్స్ మాత్రమే కాలిపోయాయని పేర్కొన్నారు. అవసరమైన రికార్డులన్నీ వేరే గదిలో ఉన్నట్లు చెప్పారు. కాలిపోయిన రికార్డ్స్ పాత కేసులకు సంబంధించినవని తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పామూరు సిఐ శ్రీనివాసరావు, పోలీసులు పాల్గొన్నారు.

సాంప్రదాయ పండుగ సంక్రాంతి

జేవివి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుర్రా రామారావు ● అలరించిన రంగవల్లులు.. విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి-చీరాల

తెలుగు సాంప్రదాయాలను కలబోసి కుల మతాలకు అతీతంగా అందరూ జరుపుకునే సాంప్రదాయ పండుగ సంక్రాంతి పండుగ అని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కుర్రా రామారావు అన్నారు. సోమవారం కనుమ పండుగ సందర్భంగా నల్ల గాంధీ బొమ్మ సెంటర్లోని గంగమ్మ గుడి వద్ద జెవివి, సిఐటియు, యుటిఎఫ్, ఎస్ఎఫ్ఐ పలు సంఘాల ఆధ్వర్యంలో మహిళలకు, ముగ్గుల పోటీలు, యువతకు, చిన్నారులకు మ్యూజికల్ చైర్స్, లెమన్ స్పూన్, పలు ఆటల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో పని ఒత్తిళ్లతో, ఉద్యోగాల పేరుతో కుటుంబాలకు దూరంగా ఉండటం వలన భవిష్యత్తు తరానికి పండుగ సాంప్రదాయాలు వాటిపై అవగాహన లోపిస్తోందని అన్నారు. ఈ తరుణంలో తాము మహిళలకు, చిన్నారులకు పోటీలు నిర్వహించడం పండుగ విశిష్టతపై వారికి అవగాహన కల్పించడం వలన పండగ ప్రాముఖ్యత తెలుస్తోందని అన్నారు. అన్ని వర్గాల వారు ఎంతో ఆనందంగా జరుపుకునే పండుగ సంక్రాంతి అని, అందుకే తాము ప్రత్యేకంగా ఇలాంటి పోటీలను నిర్వహించి ఐకమత్యాన్ని చాటుతున్నామని అన్నారు. అనంతరం పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎన్ బాబురావు, మధుసూదన్‌రావు, యుటిఎఫ్ నాయకులు జి సూరిబాబు, కుర్ర శ్రీనివాసరావు, కె హైమావతి, కెవిపిఎస్ నాయకులు లింగం జయరాజు, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు దమ్ము విజయభాస్కర్, బాలకృష్ణ, డివైఎఫ్ఐ నాయకులు బెజ్జం మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంతనూతలపాడు రూరల్: సంక్రాంతి సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండలంలోని బి.మాచవరంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలబాలికలు అనేక దేశభక్తి గీతాలు, నృత్య రూపకాలు ప్రదర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభకు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి అన్నవరపు శేషారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ తెలుగు ప్రజల జీవితాల్లో సంక్రాంతి పండుగ ప్రత్యేకమైనదని తెలిపారు. సమాజంలో వస్తున్న మార్పులతోపాటు పాలకులు అనుసరిస్తున్న విధానాలతో వ్యవసాయ రంగం సంక్షోభంలో కోరుకుపోవటం, పనుల కోసం ప్రజలు పట్టణాలకు వలసలు పోతున్నట్లు తెలిపారు. దీంతో సంక్రాంతి శోభ క్రమంగా కనుమరుగవుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ స్థితిలోనే విదేశీ విషసంస్కృతి పల్లెల మీద పడి కుటుంబ సంబంధాలను దెబ్బతీస్తున్నదని తెలిపారు. దీనికి తోడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల జీవితాల మీద మోపుతున్న భారాలు వారిని మరింత కృంగదీస్తున్నాయని తెలిపారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా మండల కార్యదర్శి నెరుసుల మాలతి మాట్లాడుతూ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న కళాకారులను, ఆదరిస్తున్న ప్రజలను అభినందించారు. విష సంస్కృతి ప్రమాదం నుంచి పల్లెలను కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్లు, గ్రామ నాయకులు పూరిమిట్ల బ్రహ్మయ్య, నూతలపాటి శ్రీనివాసరావు, అన్నవరపు నారాయణ, ఎ. అర్జున్, పి. రమేష్, పులగర శ్రీను, సురేష్, బుజ్జి పాల్గొన్నారు.

గుడి ఆవరణలో మహిళలు వేసిన ముగ్గులు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

కొత్తపట్నం: ప్రముఖ ఎముకల వైద్యుడు డాక్టర్ చాపల వంశీకృష్ణ సహకారంతో ఒంగోలు శ్రీరామ్‌మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మరియు కొత్తపట్నం శ్రీవాణి విద్యానికేతన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల పోటీలను నిర్వహించారు.

ఈ పోటీలను ఫ్యామిలీ ఫిజీషియన్ డాక్టర్ సానల ధీరజ్ బాబు, డాక్టర్ మహిత ప్రారంభించారు. ఈ సందర్భంగా రన్నింగ్, లాంగ్ జంప్, మ్యూజికల్ చైర్స్, లెమన్ స్పూన్, డ్యాన్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తపట్నం ఎస్ఐ కొక్కిలగడ్డ మధుసూధన్, శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ చాపల వంశీ కష్ణ, డాక్టర్ చాపల శాంత కుమారి, శ్రీవాణి విద్యానికేతన్ కరస్పాండెంట్ చాపల కోటేశ్వరరావు, గ్రామ కాపు సైకం పోతురాజు, మత్స్యకార సంక్షేమ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సున్నపు తిరుపతి, రేవు చలపతి వర్మ, శ్రీరామ్ హాస్పిటల్ మేనేజర్ సుధాకర్ ,భాషా, మాల్యాద్రి, శ్రీరామ్ బాల సంస్కార కేంద్రాల ఉపాధ్యాయులు సైకం అంజలి, సంధ్య శ్రీ, నేలటూరు అనిత, సూపర్‌వైజర్ అక్కంగారి లక్ష్మణ్, అవనిగడ్డ బాలకష్ణ, కోచ్ రామకృష్ణ, కొక్కిలిగడ్డ నాంచార్లు పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

18న కానిస్టేబుల్ మోడల్ పరీక్ష

ప్రజాశక్తి రేపల్లె

పోలీసు కానిస్టేబుల్ మోడల్ పరీక్ష డివైఎఫ్ఐ (అఖిల భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య) ఆధ్వర్యంలో ప్రముఖ విద్యావేత్త, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు పర్యవేక్షణలో బుధవారం (18.1.2023) రేపల్లె ఆదర్శ డిగ్రీ కాలేజీలో నిర్వహిస్తున్నట్లు డివైఎఫ్ఐ రేపల్లె పట్టణ నాయకులు వై నవీన్, కెవి లక్ష్మణరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రేపల్లెలో మోడల్ పరీక్ష పోస్టర్స్‌ను వారు ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ డివైఎఫ్ఐ నిరుద్యోగుల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహిస్తోందన్నారు. కానిస్టేబుల్ పరీక్షలకు సిద్ధం అవుతున్న నిరుద్యోగుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా ప్రముఖ విద్యావేత్త కెఎస్ లక్ష్మణరావు పర్యవేక్షణలో జరుగుతున్న మోడల్ కానిస్టేబుల్ పరీక్ష రేపల్లె ఆదర్శ కాలేజీలో 18 తేదీ మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. రిజిస్ట్రేషన్ ఫీజు రూ.100 చెల్లించి, ముందుగానే హాల్ టికెట్ పొందాలని కోరారు. స్పాట్‌లో కూడా పరీక్ష రాసే అవకాశం ఉందన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి, మరిన్ని వివరాలకు నిర్వాహకులు డివైఎఫ్ఐ నాయకులు వై నవీన్ 6300383130, కెవి లక్ష్మణ్ 9346821130 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

చెరుకుపల్లి: చెరుకుపల్లిలో బుధవారం పోలీస్ కానిస్టేబుల్ మోడల్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ బాపట్ల జిల్లా అధ్యక్షుడు పి మనోజ్ కుమార్ తెలిపారు. చెరుకుపల్లి విద్యార్థి కోచింగ్ సెంటర్ గుళ్లపల్లి, ఎమ్మెస్సార్ కోచింగ్ సెంటర్ చెరుకుపల్లి కేంద్రాలలో పరీక్ష నిర్వహిస్తున్నట్లు మనోజ్ కుమార్ తెలిపారు. ప్రముఖ విద్యావేత్త కెఎస్ లక్ష్మణరావు పరిరక్షణలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే మోడల్ పరీక్ష చెరుకుపల్లి సెంటర్లో 18వ తేదీ బుధవారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కానిస్టేబుల్ మోడల్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు వంద రూపాయలు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి ముందుగానే హాల్ టికెట్‌ను తీసుకోవచ్చునని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి వచ్చి కూడా ఫీజు చెల్లించి పాల్గొనవచ్చునని తెలిపారు. వివరాలకు మనోజ్ 9490987646, విద్యార్థి కోచింగ్ సెంటర్ 9912586634, ఎమ్మెస్సార్ కోచింగ్ సెంటర్ 9963822813 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

ముగ్గుల పోటీలను పరిశీలిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి-భట్టిప్రోలు(కొల్లూరు)

కొల్లూరు మండలం తోకలవానిపాలెం గ్రామంలో సంక్రాంతిని పురస్కరించుకొని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సోమవారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి, గ్రామ సర్పంచ్ టి కృష్ణమోహన్ ముగ్గుల పోటీలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంప్రదాయమైన సంక్రాంతిని నేడు జూదాల సంక్రాంతిగా పాలకులు నిర్వహిస్తున్నారని, దీనివలన అనేక కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తే ప్రజలలో ఐకమత్యం కలుగుతుందని అన్నారు. ముఖ్యంగా ప్రజలను ప్రభుత్వమే మద్యానికి బానిసలుగా చేసి పేదల బ్రతుకులు ఛిద్రం చేస్తోందని విమర్శించారు. పోటీలను ఆయా సంఘాల నాయకులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నాయకులు టి సురేష్, రంగారావు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

చీకటి పువ్వు నాటికలోని ఓ సన్నివేశం

కొనసాగుతున్న నాటికల పోటీలు

ప్రజాశక్తి-యద్దనపూడి: మండలంలోని అనంతవరం గ్రామంలో సోమవారం పోపూరి రత్తయ్య బుల్లెమ్మ కళా ప్రాంగణంలో ఎన్‌టిఆర్ కళాపరిషత్ ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల పరిషత్ నాటికల పోటీలు జరుగుతున్నాయి. ఈ పోటీలలో సోమవారం చీకటి పువ్వు, గమ్యస్థానాల వైపు, నాన్నా నేనొచ్చేస్తా నాటికలను ప్రదర్శించారు. ఈ నాటికలు ఒక దానిని మించి ఒకటి ఉంటున్నాయని పలువురు పేర్కొంటున్నారు. కళా పరిషత్ వారు వ్యయప్రయాసలకోర్చి పోటీలు నిర్వహించడం అభినందనీయమని ముఖ్య అతిథులు పేర్కొన్నారు. ప్రతిరోజూ నిర్వాహకులు అతిథులను పూల మాలలు, శాలువాలతో సన్మానిస్తున్నారు. కార్యక్రమంలో రవికుమార్, బంగారు బాబు, ఈశ్వరప్రసాదు, పాండు రంగారావు శ్రీనివాసరావు, హనుమంతరావు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ పాఠశాల నూతన భవనానికి భూమి పూజ నిర్వహిస్తున్న రాజ్యసభ సభ్యులు మోపిదేవి

పాఠశాల నూతన భవనానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-చెరుకుపల్లి: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నట్లుగా రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. నాడు నేడు పథకంలో పేజ్-2లో కనగాల గ్రామంలో 38 లక్షల రూపాయలు వ్యయంతో నిర్మిస్తున్న నూతన ఉర్దూ స్కూల్ భవనానికి సోమవారం మోపిదేవి భూమి పూజ నిర్వహించారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అత్యధిక నిధులు వెచ్చిస్తూ విద్యార్థుల అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు అందిస్తోందని అన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు రత్న ప్రసాద్, గ్రామ సర్పంచ్, ఎంపిటీసీ సభ్యులు కే గణేష్, శ్రీనివాస్, కార్యకర్తలు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాలు

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

గత 8 రోజులుగా ఇంకొల్లు ఎన్ఆర్ అండ్ వివిఎస్ఆర్ బాలికోన్నత పాఠశాల ఆవరణలో జరుగుతున్న ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. పోటాపోటీగా కార్యక్రమాలు జరుగుతుండటంతో ప్రదర్శనలు తిలకించేందుకు ప్రజలు ఉత్సాహం చూపుతున్నారు. ఆదివారం జరిగిన కార్యక్రమానికి విక్రం నారాయణ ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాలను తిలకించారు. ప్రదర్శనలు నిర్వహించిన వారికి నగదు బహుమతులు అందజేశారు. కోలలపూడి వారు నిర్వహించిన డప్పుల విన్యాసం ఆకట్టుకుంది. ఇంకొల్లు బాల భక్తసమాజం వారు నిర్వహించిన బృందావన భజన అందరినీ అలరించింది. ఎన్ఆర్ అండ్ వివిఎస్ఆర్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. హైదరాబాదు వారు నిర్వహించిన మెట్రోమాక్స్ పంచాయితీ నాటిక, శ్రీసాయి ఆర్ట్స్ కొలకలూరి వారి గమ్యస్థానాలవైపు నాటిక ప్రదర్శన నిర్వహించారు. సోమవారం ఎన్ఆర్ అండ్ వివిఎస్ఆర్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు కోలాట ప్రదర్శన నిర్వహించారు. అనంతరం నృత్యప్రదర్శనలు, దశరథుడు ఏకపాత్రాభినయాన్ని పూర్ణ సత్యం నిర్వహించగా, తిప్పడు ఏకపాత్రాభినయాన్ని ఎన్ తారకరామారావు ప్రదర్శిచారు. అనంతరం యంగ్ థియేటర్ ఆర్గనైజేషన్ విజయవాడ వారిచే రాతిలో తేమ నాటిక ప్రదర్శించారు.

కోలాటం ప్రదర్శిస్తున్న బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు

ప్రజాశక్తి
మంగళవారం 17 జనవరి 2023

మళ్లీ పొగనాట్లు

భూములను సిద్ధం చేస్తున్న రైతులు

ప్రజాశక్తి-టంగుటూరు

తుఫాను కారణంగా పొగ తోటల్లో నీరు నిలిచి మొక్కలు కుళ్లిపోయాయి. అవి ఎందుకు పనికి రాకపోవడంతో రైతులు పీకి వేశారు. మళ్లీ పొగ నాట్లు వేసేందుకు సిద్ధమవుతున్నారు. రైతులు పడుతున్న కష్టాలు చూస్తే ఎవరికైనా మనసు చలించక తప్పదు. రైతులు అత్యధికంగా పొగాకు సాగు పైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. టంగుటూరు పొగాకు బోర్డు పరిధిలో ఈ ఏడాది 5,300 హెక్టార్లల్లో పొగాకు సాగు చేశారు. ఒక్క టంగుటూరు మండలంలోనే 7,500 ఎకరాలలో పొగాకు సాగు చేశారు. పొగాకు మొక్కలను బతికించుకునేందుకు రైతులు ఈ ఏడాది పడరాని పాట్లు పడ్డారు. ఇటీవల వచ్చిన మాండూస్ తుఫాను పొగాకు రైతులపై కోలుకోలేని వేటు వేసింది. వ్యవసాయ శాఖ, బోర్డు అధికారుల గణాంకాల మేరకే టంగుటూరు పొగాకు బోర్డు పరిధిలో 8,500 ఎకరాల్లో పొగాకు పంట దెబ్బతింది. రూ.26 కోట్ల మేర రైతులకు నష్టం జరిగినట్లు అంచనా. వాస్తవంగా రైతులు ఎకరాకు రూ.40 వేలకు పైగానే పెట్టుబడి పెట్టారు. ఈ లెక్కన చూస్తే రూ.35 కోట్లు పైగానే నష్టం వాటిల్లింది. పొగ మొక్కలన్నీ బతికి పంట చేతికొచ్చి తమ బాధలు తీరుతాయనుకుంటున్న తరుణంలో వచ్చిన తుఫాను రైతులను నిలువునా ముంచింది. వారం రోజులు పాటు ఎడతెరిపిలేని వర్షాలకు తోటల్లో నీరు నిలిచింది. మొక్కలు కుళ్ళి పనికిరాకుండా పోయాయి. కుళ్లిన మొక్కలను పీకి వేసి వేశారు. మళ్లీ నాట్లు వేసేందుకు పాట్లు పడుతున్నారు. పొగాకు రైతులు ఎవరిని పలకరించినా వారి కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయి.

పొగనాట్లు వేసేందుకు సిద్ధం చేసిన పొలం

రూ.4 లక్షలు బూడిదలో పోసిన పన్నీరే

నేతి రమణయ్య పొగాకు రైతు, తూర్పునాయుడుపాలెం



ఈ ఏడాది 8 ఎకరాలలో పొగాకు సాగు చేశా. పంట ఈ ఏడాది బాగానే ఉందనుకున్న సమయంలో తుఫాను నిలువునా ముంచింది. భూమి సాగు, పొగనారు, కూలీలు, పురుగు మందులు. అన్నీ కలిపి ఎకరాకు రూ.50 వేల వరకూ పెట్టుబడి పెట్టాను. 8 ఎకరాలకు కలిపి పెట్టిన రూ.4 లక్షల పెట్టుబడి బూడిదలో పోసిన పన్నీరే అయింది. కుళ్లిన మొక్కలు పీకివేశాం. మళ్లీ పొగనాట్లు నాటేందుకు సిద్ధం అవుతున్నా. గతంతో పోల్చుకుంటే పొగనారు ధర కొద్ది మేర తగ్గింది. గతంలో పొగనారు మూలు రూ.3 వేలకుపైగా ఉంది. ప్రస్తుతం రూ.1900 కొనుగోలు చేసి మళ్లీ పొగ మొక్కలు నాటుతున్నా. గొర్రు తోలకం, మోటార్ ఇంజన్, పైపులు, నాట్లు ఖర్చులతో కలిపి ఎకరాకు మరో రూ.5 వేల వరకూ అదనంగా ఖర్చుఅవుతుంది.

ఉత్సాహంగా సంక్రాంతి ఆటల పోటీలు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రం సౌజన్యంతో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా, సిఐటియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సంక్రాంతి ఆటల పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు. ఐక్యత కొరకు ఆటలు, యువజన మైత్రి కి బాటలు నినాదంతో సంక్రాంతి పండుగ సందర్భంగా వివిధ రకాల ఆటలు పోటీల నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గత 17 సంవత్సరాలుగా సంక్రాంతి ఆటలు పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి డివైఎఫ్ఐ మాజీ నగర అధ్యక్షుడు ఎస్కె. పీర్ అధ్యక్షత వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న ,డాక్టర్ చాపల వంశీకష్ణ, ఎస్కె. హిమాంస , సత్య కేబుల్ మూర్తి, సిఐటియు నాయకులు చీకటి శ్రీనివాసరావు, జివి. కొండారెడ్డి ,ఎస్డి.హుస్సేన్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్.బాబు, కె.గురవయ్య టి. దాసు, ఎస్కె. హరికష్ణ రామయ్య, ఎస్కె.జబ్బార్, రావూరి శ్రీనివాసరావు ఐద్వా నగర అధ్యక్షురాలు బత్తుల గోవిందమ్మ పాల్గొన్నారు. **కొండపి:** ఐక్యత కోసం ఆటలు యువజన మైత్రికి బాటలు అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కెజి. మస్తాన్ అన్నారు. కొండపి -1 రైతు భరోసా వద్ద డివైఎస్ఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ మహిళ సంఘం , వ్యవసాయకార్మిక సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భ:గా మహిళలకు ముగ్గుల పోటీలు, బంతిఆట, ఉండమ్మా బొట్టుపెడతా, పాటల పోటీలు, కబడ్డీ పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రవీంద్రశ్యామ్, వై.లక్ష్మయ్య, అద్దేపల్లి బాబూరావు, వై.రూబెన్, కె.అభిన, ఉమా మహేఊవ్వరి, జి.వందనం, బ్రహ్మయ్య, మల్లెల చినపేతురు, సత్యవతి పాల్గొన్నారు. **కనిగిరి :**క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని కనిగిరి ఎస్ఐ ప్రసాద్ తెలిపారు. సంక్రాతి పండుగ సందర్భంగా స్థానికఇందిరా కాలనీ, మంగలిమాన్యంలో ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గులు, ఆటల పోటీలను నిర్వహించారు. విజేతలకు ఎస్ఐ ప్రసాద్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మహిళల సమస్యల పరిష్కారం కోసం ఐద్వా ఆధ్వర్యంలో చేస్తున్న పోరాటలు ఎనలేనివని తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ కార్యదర్శి పిసి కేశవరావు, జెవివి నాయకుడు జి. శ్రీను, ఐద్వా నాయకులు ఎస్కె. బషీరా, ప్రసన్న, రమణమ్మ, ఎస్. ఈశ్వరమ్మ, మాంటిస్సోరి స్కూల్ అధినేత పిచ్చిరెడ్డి పాల్గొన్నారు. **చీమకుర్తి :** డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈనెల 5 నుంచి 15 వరకూ జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించారు. విజేతలకు చీమకుర్తి లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చలువాది బదరీ నారాయణ , వైస్ ఎంపిపి జ్యేష్ట శ్రీనివాసరావు చేతుల మీదుగా ఆదివారం బహుమతులు అందజేశారు. అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న మాట్లాడుతూ పండుగలు సందర్భంగా నిర్వహించే క్రీడలు యువతలో ఐకమత్యానికి చిహ్నమన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్.బాబు, జిల్లా మాజీ కార్యదర్శి పూసపాటి వెంకటరావు,ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ అధ్యక్షుడు కె.చిన్నపురెడ్డి, మండల కార్యదర్శి జి. దేవరాజు, యన్స్‌క్లబ్ కార్యదర్శి చలువాది రమేష్, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు. **సిఎస్.పురం :** సిఎస్.పురంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. విజేతలకు సోమవారం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు రాజ్యలక్ష్మి, సిఐటియు నాయకులు తిరుపతిరెడ్డి, కరిముల్లా, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు లక్ష్మయ్య, పెద్దన్న, రమణమ్మ, నారాయణ పాల్గొన్నారు.

ఒంగోలులో బహుమతులు అందజేస్తున్న నాయకులు

కనిగిరిలో బహుమతులు అందజేస్తున్న నాయకులు

చీమకుర్తిలో బహుమతులు అందజేస్తున్న నాయకులు

కొండపిలో ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు

బహుమతులు అందజేత

ప్రజాశక్తి-కనిగిరి

క్రీడలు ఐకమత్యాన్ని పెంపొదిస్తాయని వైసిపి కనిగిరి నియోజకవర్గ నాయకుడు మూలే మాలకొండారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని తాళ్లూరులో గ్రామ యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుంగ సందర్భంగా వాలీబాల్,స్క్వేర్‌బోర్డ్ క్రికెట్ పోటీలు నిర్వహించారు. విజేతలకు ఆదివారం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మూలె పోలిరెడ్డి,బండి బాబు, కృష్ణరెడ్డి, ఏసురెడ్డి, సురేష్, శ్రీకాంత్, జనార్ధన్,నాగిరెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

చీమకుర్తి: సంక్రాంతి పండుగ సందర్భంగా స్థానిక గాంధీనగర్‌లో మారం వెంకారెడ్డి యూత్‌ఫోర్స్ ఆధ్వర్యంలో ముగ్గులపోటీలు నిర్వహించారు. విజేతలకు మద్దిపాడు ఎఎంసి మాజీ చైర్మన్ మారం వెంకారెడ్డి ఆదివారం బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా మారం వెంకారెడ్డి మాట్లాడుతూ పండుగలు మన సంస్కృతికి పునాదులని, వాటిని రక్షించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అశోక్ అధ్యక్షత, గోపిరెడ్డి సుధీర్‌రెడ్డి, మారం వెంకటేశ్వరరెడ్డి ,కోటా రాములు,పి. రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

మార్కేండేయ యువజన సంఘం ఆధ్వర్యంలో ...

స్థానిక భావనారుషి దేవస్థానం ఆవరణలో మార్కేండేయ యువజనసంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పద్మశాలీయ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిండెంట్ సిహెచ్.అశోక్‌కుమార్, యువజన సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఆంజనేయులు, రేవంత్ పాల్గొన్నారు.

పూజలు నిర్వహిస్తున్న ఎంపీ మాగుంట , ఎమ్మెల్యే బాలినేని

సందడిగా పార్వేట

ఒంగోలు సబర్బన్ : సంక్రాంతి పండుగ సందర్భంగా గద్దలగుంటలో సోమవారం రాత్రి నిర్వహించిన పార్వేట సందడిగా జరిగింది. వివిధ దేవస్థానాల్లో కొలువుదీరిన దేవతల విగ్రహాలను ఊరేగించారు. నగర నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు ఉత్సాహంగా పార్వేటలో పాల్గొన్నారు. వైసిపి, జనసేన పార్టీ, స్థానికులు ఆధ్వర్యంలో పాట కచేరీలు ఏర్పాటు చేశారు. పాట కచేరీల వద్ద సినీ గీతాలకు యువత స్టెప్‌లు వేశారు. ఈసందర్భంగా పలు ప్రాంతాల్లో ప్రజలనుద్దేశించి మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డిలు మాట్లాడారు. నగర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. నగర మేయర్ గంగాడ సుజాత, డిప్యూటీ మేయర్లు వెలనాటి మాధవరావు, వేమూరి బుజ్జి, 32వ డివిజన్ కార్పొరేటర్ తాడి కృష్ణలత, వైసిపి నాయకులు తోటపల్లి సోమశేఖర్, ఓగిరాల వెంకట్రావు, మద్దులూరి హరి, కోసూరి శేఖర్, తోటపల్లి వెంకటేష్,పాల్గొన్నారు. పార్వేట సందర్భంగా వైసిపి, టిడిపి, జనసేపార్టీ నాయకులు ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ పెద్ద ఎత్తున ప్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డిలు గద్దలగుంటలోని పలు దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కన్నుల పండుగగా తెప్పోత్సవం....

సంక్రాంతి పండుగ సందర్భంగా స్థానిక రంగరాయుడు చెరువులో సోమవారం రాత్రి తెప్పోత్సవం నిర్వహించారు. దేవతామూర్తులను దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. తెప్పోత్సవం ఆసాంతం కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, ఆయన సతీమణి శచిదేవి, నగర మేయర్ గంగాడ సుజాత, ఎఎంసి మాజీ చైర్మన్ అయినా బత్తిన ఘనశ్యాం పాల్గొన్నారు.



కోనేరులో నరసింహా స్వామి తెప్పోత్సవం

నరసింహస్వామి తెప్పోత్సవం

శింగరాయకొండ : సంక్రాంతి వేడుకల్లో భాగంగా శింగరాయకొండ మండలం పాత శింగరాయకొండ శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి తెప్పోత్సవం సోమవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. తొలుత శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామిని ఊరేగింపు నిర్వహించారు. అనంతరం కోనేరులో తెప్పోత్సవం నిర్వహించారు. ఈ కార్యాల యంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి పి. కష్ణవేణి, ఆలయ ప్రధానార్చకులు లక్ష్మీ నరసింహ చార్యులు, ఆలయ పాలక మండలి సభ్యులు రాజు కోటేశ్వరమ్మ ,గోకరాజు పాపయ్య నాయుడు పాల్గొ న్నారు. ఎస్ఐ ఫిరోజా ఫాతిమా ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.

దుస్తులు పంపిణీ

కొండపి : సంక్రాంతి పండుగ సందర్భంగా మండల పరిధిలోని ఇలవర గ్రామంలో పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్లకు వైసిపి నాయకుడు దివి శ్రీనివాసరావు ఆయన సతీమణి దివి కవిత దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా దివి శ్రీను మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు గ్రీన్ అంబాసిడర్లు ఎంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు , గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

కొత్త ఇఒ విధుల్లో చేరేదెన్నడో..!

- పాత ఇఒ అంజనీదేవిపై ఆరోపణలు
- కొత్త ఇఒను నియమించాలని ధర్మకర్తల మండలి సభ్యుల వినతి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నగరంలోని శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానం కార్యనిర్వాహణ అధికారుల మధ్య కోల్డ్ వార్ నడుస్తోంది. పాత ఇఒ అంజనిదేవిపై ధర్మకర్తల మండలి సభ్యులు ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఇఒ అంజనీ దేవి బదిలీ అయినా వెళ్లలేదు. కొత్తగా నియమితులైన ఇఒ నేటికీ విధులలో చేరలేదు.కొత్త ఇఒను నియమించాలని ధర్మకర్తల మండలి సభ్యులు గుంటూరు ఎండోమెంట్ కమిషనర్‌కు లేఖ రాశారు. శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానంలో వివాదాల పరంపర నడుస్తోంది. గతంలో చైర్మన్‌పై అప్పటి ఇఒ దామా నాగేశ్వరరావు, పలువురు ఉద్యోగులు ఘర్షణకు దిగటంతో వారిని దేవాదాయ శాఖ అధికారులు బదిలీ చేశారు. దామా నాగేశ్వరరావు స్థానంలో ఇఒగా పి.అంజనీదేవి నియమితులయ్యారు.

శ్రీరాజరాజేశ్వరి దేవస్థానవం

ధర్మకర్తల మండలి సభ్యులు విజయవాడ ఎండోమెంట్ కమిషనర్‌కు రాసిన లేఖలో 2021 అక్టోబర్ 16 నుంచి 2023 జనవరి వరకూ దేవస్థానానికి వచ్చిన ఆదాయం, గుడికి పెట్టిన ఖర్చులపై ఇఒ లెక్కలు చూపించలేదని ఆరోపిస్తున్నారు. ఆమె ఛార్జి తీసుకున్న తరువాత కార్తీక మాసంలో జరిగిన ఉత్సవాలు, ముక్కోటి ఏకాదశికి సంబంధించి ఒక్క సమావేశం నిర్వహించలేదని సభ్యులు లేఖలో పేర్కొన్నారు. ఇఒ అంజనిదేవి వారంలో ఒక్క రోజు కూడా గుడికి రావటం లేదని, ఇందుకు తామంతా సాక్షులమని తెలియజేశారు. ఇఒ అంజనిదేవిని దేవాలయ విధుల నుంచి తొలగించారని, ఆమె స్థానంలో ఇఒగా వరదారెడ్డిని నియమించారన్నారు. ఇంత వరకూ ఇఒ వరదారెడ్డి ఛార్జి తీసుకోలేదని తెలిపారు. అంజని దేవి ఛార్జి అప్పగించకపోవటమే అందుకు కారణమని సభ్యులు లేఖలో పేర్కొన్నారు. ఈ విషయమై దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ గ్రంధి మాధవిని వివరణ కోరగా ఈ అంశం గుంటూరు దేవాదాయ డిప్యూటీ కమిషనర్ పరిధిలో ఉందని చెప్పారన్నారు. మహా శివరాత్రి పండుగను దృష్టిలో ఉంచుకొని కొత్త ఇఒను నియిమంచాలని ధర్మకర్తల మండలి సభ్యులు కమిషనర్‌ను కోరారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న కామూరి రమణారెడ్డి

రూ.25 వేల ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-కొమరోలు

మండల పరిధిలోని గుంగ్రెడ్డిపల్లి వద్ద రోడ్డు ఇటీవల ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటూ వైద్యం కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న డిపి.జమాల్‌కు వైసిపి నాయకులు కామూరి రమణారెడ్డి రూ.25,000 వేల ఆర్థిక సహాయాన్ని సోమవారం అందజేశారు. రమణారెడ్డి స్వయంగా జామాల్ ఇంటికి వెళ్లి నగదు అందజేశారు. త్వరగా కోలుకోవాలని జమాల్‌కు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అదజేస్తున్న అశోక్‌రెడ్డి

బహుమతులు అందజేత

ప్రజాశక్తి - గిద్దలూరు

గిద్దలూరు మండలం కొమ్మునూరు పంచాయతీ పరిధిలోని వేములపాడు గ్రామంలో సంక్రాంతి సందర్భంగా కర్నాటి రామిరెడ్డి ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఫైనల్స్‌లో ముండ్లపాడు, వేములపాడు జట్లు తలపడగా ముండ్లపాడు జట్టు విజయం సాధించింది. వేములపాడు ద్వితీయ స్థానంలో నిలిచింది. విజేతలకు టిడిపి గిద్దలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్ రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, క్రికెట్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

కోతుల స్వైర విహారం

ప్రజాశక్తి-పొన్నలూరు

మండల పరిధిలోని కె.అగ్రహారం గ్రామంలో కోతులు స్వైర విహారం చేస్తున్నాయి. కనిపించిన వారిపై దాడి చేసి గాయపరుస్తున్నాయి. ఆది, సోమ వారాల్లో సుమారు 10మందిపై దాడి చేసి గాయపరిచాయి. క్షతగాత్రులె స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి చికిత్స చేయించుకున్నారు. గ్రామంలో కోతులు గుంపులు గుంపులుగా తిరుగు తుండటంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. గోతులు తమపై ఎక్కడ దాడి చేస్తాయోనని మహిళలు, చిన్నారులు, వృద్ధులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కోతులను పట్టుకొని అటవీ ప్రాంతాల్లోవదిలి పెట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

18న ఎన్‌టిఆర్ వర్ధంతి

ప్రజాశక్తి-పొన్నలూరు

టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ నందమూరి తారకరామారావు వర్ధంతి ఈనెల 18న నిర్వహించనున్నట్లు టిడిపి మండల అధ్యక్షుడు, కొండపి ఎఎంసి మాజీ ఛైర్మన్ అనుముల సాంబశివరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య హాజరు కానున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఎన్‌టిఆర్ అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

కబడ్డీ పోటీలను తిలకించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-కొనకనమిట్ల

సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని గొట్లగట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులురెడ్డి సోమవారం తిలకించారు. పోటీలు ఫైనల్ స్థాయికి చేరటంతో ఉత్కంఠ భరితంగా సాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపిపి మురళీకష్ణ , జడ్‌పిటిసి అక్కి దాసరి ఏడుకొండలు, మాజీ ఎంపిపి ఉడుముల రామనారాయనరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు టి.చిన్నవెంకటరెడ్డి, చినారికట్ల, రేగడపల్లి సొసైటీ అధ్యక్షుడు కాశిరెడ్డి, కె.వెంకటేశ్వరరెడ్డి, చినమనగుండం ఎంపిటిసి వెంకటేశ్వర్లు, మాజీ స్పంచి నాగం బాలగురవయ్య, ఎస్‌సి సెల్ నాయకులు థామస్, నాయకులు చిరుగురి కోటేశ్వరరావు, ఎస్.పెద్దవెంకటరెడ్డి, కోనేటిరెడ్డి, పాలూరి వెంకటేశ్వర్లు, నారాయణరెడ్డి, నాగం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కబడ్డీ ఆడుతున్న క్రీడా కారులు

కబడ్డీ పోటీలను తిలకిస్తున్న ఎమ్మెల్యే

కబడ్డీ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-చీమకుర్తి

రోటరీక్లబ్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి ఆహ్వాన కబడ్డీ పోటీలు నిర్వహించడం అభినందనీయమని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ తెలిపారు. జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను బూచేపల్లి వెంకాయమ్మ సోమవారం ప్రారంభించాఉ. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆటల పోటీలు యువతలో పోటీతత్వం, ఐకమత్యం పెంపొందిస్తాయన్నారు. మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి సంధర్భంగా ఆటలు పోటీలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. తొలుత బూచేపల్లి వెంకాయమ్మ జాతీయజెండాను, బూచేపల్లి శివప్రసాదరెడ్డి క్రీడా జెండాను ఆవిష్కరించారు. జిల్లా నుంచి 16 టీములు ఈ పోటీలకు హాజరయ్యాయి. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ అధ్యక్షుడు గొల్లపూడి కోటేశ్వర రావు చౌదరి, జడ్‌పిటిసి వేమామ శ్రీనివాసరావు, వైసిపి మండల నాయకులు చిన్నపురెడ్డి మస్తాన్‌రెడ్డి, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కుర్రా రంగారావు, ప్రముఖ వైద్యుడు డాక్టర్ చెరుకూరి వెంకటేశ్వర్లు, రోటరీక్లబ్ అధ్యక్ష కార్యదర్శులు గొల్లపూడి కోటేశ్వరరావు చౌదరి, తిరుపతిరెడ్డి, నాయకులు మన్నం నాగరాజు, పిఎస్. మూర్తి, ముప్పూరి చలమయ్య, గొల్లపూడి వెంకటరావు, రామకృష్ణారెడ్డి, వీరారెడ్డి, మందపాటి శ్రీను, హనుమంత రావు, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ

రవాణా వాహనాలపై రోడ్డు ట్యాక్స్ పెంపు

ప్రతిపాదనను విరమించుకోవాలి : సిఐటియు

ప్రజాశక్తి-పొదిలి

రవాణా వాహనాలపై రోడ్ ట్యాక్స్ 30శాతం పెంచే ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉప సంహరించు కోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ డిమాండ్ చేశారు.కారు, జీపు స్టాండ్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో కారు డ్రైవర్లు, ఓనర్లు ఆదివారం ధర్నా నిర్వహించారు. ఈ సంద ర్భంగా రమేష్ మాట్లాడుతూ కోవిడ్ కారణంగా రవాణా రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయినట్లు తెలిపారు. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న తరుణంలో 30 శాతం ట్యాక్స్ పెంచాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో రవాణా రంగం కుదేలవుతుందన్నారు. బాడుగలు లేక కునారిల్లుతున్న లారీ, కారు, జీపు, ఆటో, ట్యాక్సీ యజమానులు, డ్రైవర్లు ఫిట్నెస్ సర్టిఫికెట్, థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ రెన్యువల్ ఫీజుల పెంపుదలతో కిస్తీలు కూడ కట్టలేక వాహనాలు అమ్ముకోవాల్సిన దుస్థితిలో ఉన్నారన్నారు. ఈ నేపథ్యంలో వాహనదారులు తమ మనుగడ సాగించాలంటే వెంటనే రోడ్ ట్యాక్స్‌పెంపుదలను ఉపసంహరించు కోవా లన్నారు. ఈ కార్యక్రమంలోకారు, జీపు స్టాండ్ యూనియన్ నాయకులు ఎం.జిందావలి, ఎస్‌కె.యజ్దాన్, ఎస్‌కె.షాహిద్, రెహమాన్, బ్రహ్మం, ఏడుకొండలు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న డ్రైవర్లు

ఇదేం కర్మ రాష్ట్రానికిలో గూడూరి ఎరిక్షన్‌బాబు

ప్రజలు సంతోషంగా లేరు : గూడూరి

ప్రజాశక్తి-పెద్దారవీడు

వెనుకబడిన వర్గాల సంక్షేమం టిడిపితోనే సాధ్యమని టిడిపి యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుడూరి ఎరిక్షన్‌బాబు తెలిపారు. మండల పరిధిలోని వైడి.పాడు గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం సోమవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరిక్షన్‌బాబు ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్‌రెడ్డి పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మెట్టు శ్రీనివాసరెడ్డి, గొట్టం శ్రీనివాస్‌రెడ్డి. గుమ్మా గంగరాజు. చంద్రగుంట్ల నాగేశ్వరరావు, మాజీ జడ్‌పిటిసి జడ్డా రవి, వైడి.పాడు ఎంపిటిసి ఏరువా పాపిరెడ్డి, దేవరాజుగట్టు ఎంపిటిసి దండా వెంకటేశ్వరరెడ్డి, బి.చెర్లపల్లి సర్పంచి ఆకుమల్ల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న బొమ్మలకొలువు

పాపినేని వారి ఇంట కొలువుదీరిన సంబరం ● మూడున్నర దశాబ్దాలుగా విశేషంగా ఆకర్షిస్తున్న వైనం

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

చూడముచ్చటగా సింగారించుకున్న అలంకారం. బాపట్లలో కనువిందు చేస్తున్న బొమ్మల సింగారం. రమణీయత ఉట్టిపడే అద్భుత సంబరం. మూడున్నర దశాబ్దాలుగా వేలాది బొమ్మలను సేకరించి ఆ ఇంట ప్రదర్శించటం ఒక ఆనవాయితీగా వస్తోంది. సంక్రాంతి పర్వదినాలలో ప్రత్యేక ఆకర్షణీయమైన బొమ్మల కొలువు ఇక్కడ ఏర్పాటు చేస్తున్నారు.. సంక్రాంతిలో కనిపించే ఈ సంస్కృతికి శ్రీకారం చుట్టారు బాపట్లకు చెందిన పాపినేని ధనలక్ష్మి కుటుంబం.

1984 నుంచి వివిధ రకాల బొమ్మలను సేకరించడం మొదలు పెట్టారు. విహార యాత్రకు వెళ్లిన ప్రతిసారి కొన్ని బొమ్మలు తీసుకురావటం ఇంట్లో ప్రదర్శనగా ఉంచడం చేస్తున్నారు. ఒకప్పుడు కేవలం 10 బొమ్మలు మాత్రమే ఉండేవి. ఇప్పుడు కొన్ని వేల రకాల బొమ్మలు దర్శనమిస్తున్నాయి. ప్రకృతి రమణీయత ఉట్టిపడే అందాలు, ఆరుగాలం శ్రమించే అన్నదాతలు, అందంగా కనిపించే రమణీయ దృశ్యాలు, దేవాలయాలు, దేవుళ్ల బొమ్మలు, దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఉన్న సుప్రసిద్ధ పర్యాటక కేంద్రాలు, పల్లె వాతావరణం ప్రతిబింబించేలా దృశ్యాలు, ముఖ్యంగా మతసామరస్యాన్ని చాటిచెప్పే అందమైన బొమ్మలు ఇక్కడకు తిలకించటానికి విచ్చేసిన చూపరులకు కనువిందు చేస్తుంటాయి.

ప్రతి ఏటా కొన్ని బొమ్మలను పెంచుకుంటూ వెళ్లి తాజాగా ఇప్పటివరకు వేల రకాల బొమ్మలను సేకరించగలిగారు. బొమ్మలు కొనటం ముఖ్యం కాదు. వాటిని భద్రపరచటంలోనే తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని గురు ధనలక్ష్మి తెలిపారు. ప్రతి బొమ్మను జాగ్రత్తగా అమర్చి ప్రతి ఏడాది వాటిని సంక్రాంతి, కనుమ పర్వదినాల్లో ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది వినూత్నంగా భూకైలాస్ ఏర్పాటు చేశామని తెలిపారు. కుటుంబ సభ్యులందరూ కలసి ఇది ఒక వేడుకగా జరుపుకుంటారన్నారు. ఈ బొమ్మల కొలువును తిలకించేందుకు చుట్టుపక్కల అనేకమంది ఇంటికి విచ్చేస్తుంటారు. ఇది ఒక అందమైన అనుభూతిగా, సంక్రాంతి శోభ ఉట్టిపడేలా ప్రతి ఒక్కరినీ ఆకర్షిస్తోంది. ఈ కార్యక్రమాన్ని మూడున్నర దశాబ్దాలుగా చేపడుతున్నామని ధనలక్ష్మి చెబుతున్నారు.

బొమ్మలు తిలకించడానికి వచ్చిన అతిథులకు చక్కటి గౌరవాన్ని అందించి వారు తనివితీరా బొమ్మలను తిలకించేలా పాపినేని కుటుంబ సభ్యులు ఎంతో ఆసక్తి కనబరుస్తుంటారు. సంక్రాంతి సంబరాలను చక్కటి వేడుకగా జరుపుకుంటారు. మన సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతి ఒక్కరికీ తెలియజేసేందుకు మూడు రోజులపాటు ఈ బొమ్మల కొలువును అందుబాటులో ఉంచుతారు. పాపినేని కుటుంబం చేస్తున్న కృషి ప్రశంసనీయం హర్షణీయం. ఈనెల 15న ప్రారంభించిన ఈ బొమ్మల కొలువు 17వ తేదీ రాత్రి 10 గంటల వరకు అందుబాటులో ఉంటుందని ధనలక్ష్మి తెలిపారు.

బొమ్మలను తిలకిస్తున్న మహిళలు

లక్ష్మీనరసింహారావు సేవలు అభినందనీయం: డాక్టర్ వెంకటప్రసాద్

ప్రజాశక్తి-చీరాల

స్వర సామ్రాట్ పోకూరి లక్ష్మీనరసింహారావు ఐదు దశాబ్దాలుగా నిస్వార్థంగా సంగీత సేవ చేశారని చైతన్య భారతి సాంస్కృతిక సమితి అధ్యక్షులు డాక్టర్ పోలవరపు వెంకటప్రసాద్ అన్నారు. సోమవారం పోకూరి లక్ష్మీనరసింహా రావు 22వ వర్ధంతి సందర్భంగా చైతన్య భారతి, శ్రీవాణి కళానికేతన్ సంగీత విద్యాలయ సంయుక్త ఆధ్వర్యంలో సంస్మరణ సభ స్థానిక ఎన్‌విఎస్ అండ్ ఎస్‌జెఆర్ ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ధర్మవరపు మల్లికార్జునరావు అధ్యక్షతన ఘనంగా జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా అనేక మందిని సంగీతంలో ప్రావీణ్యులను చేసిన ఘనత లక్ష్మీ నరసింహారావుకే దక్కుతుంద ని అన్నారు. గుంటూరు శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

జిల్లా సమావేశాన్ని జయప్రదం చేయండి

ప్రజాశక్తి-చీరాల

కాంగ్రెస్ పార్టీ బాపట్ల జిల్లా విస్తృతస్థాయి సమావేశం మంగళవారం చీరాలలో నిర్వహిస్తున్నామని, దీనికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ హాజరై జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు గంటా అంజిబాబు, నియోజకవర్గ నాయకులు దేవరపల్లి రంగారావు అన్నారు. స్థానిక రైల్వే స్టేషన్ వద్ద ఉన్న సాయికృష్ణా రెసిడెన్సీలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 17న బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు హాజరవుతారన్నారు. ముందుగా పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి సమావేశం నిర్వహిస్తామని అన్నారు. ప్రభుత్వ ఆస్తులను అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్న బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త ఉండాలని అనారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బండ్లమూడి విజయ్ కుమార్, పిసిసి మెంబర్ సయ్యద్ అలీమ్ బాబు, రూరల్ అధ్యక్షులు మర్రి శ్రీనివాసరావు, వేటపాలెం మండల అధ్యక్షులు బండ్ల శ్రీనివాసరావు నియోజకవర్గం మహిళ అధ్యక్షురాలు హనీగ్రేస్, ప్రధాన కార్యదర్శి మాదాల వైష్ణవి, యువ నాయకులు దేవరపల్లి అరవింద్ ప్రచార కమిటీ సభ్యులు దొడ్డ బ్రహ్మానందం, దాసి పీటర్ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

నేటి యాంత్రిక సమాజంలో ప్రతి ఒక్కరూ క్రీడలు పట్ల ఆసక్తి కలిగి ఉండాలని న్యూస్ రీడర్ దిన పత్రిక ఎడిటర్ యడవల్లి సురేష్ బాబు అన్నారు. సోమవారం మండల పరిధి లోని కోలలపూడి గ్రామంలో గాలి నాగేశ్వరరావు అధ్యక్షతన గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో యడవల్లి సురేష్ బాబు, కోలలపూడి గ్రామ సర్పంచ్ మోరపాకుల సతీష్ కుమార్, రగని గంగారావు మాట్లాడుతూ.. 35 సంవత్సరాల క్రితం కోలల పూడి గ్రామంలో తమ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా ప్రారంభించిన ఆటల పోటీల సంప్రదాయాన్ని మరిచిపోకుండా వారసత్వం గా కొనసాగిస్తున్న గౌడ యువజన సంఘాన్ని అభినందించారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా యువత గ్రామస్తులందరినీ ఒకచోట చేర్చి, వారంతా ఐకమత్యంగా ఆటల పోటీలు నిర్వహించేలా కృషి చేసిన కమిటీని గ్రామ సర్పంచ్ మోరపాకుల సతీష్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం చిన్నారులు నిర్వహించిన నృత్యాలు గ్రామస్తులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సాయి, రవీంద్ర, శ్రీకాంత్, వెంకట్రావు, సత్యనారాయణ, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అన్నంభొట్లవారిపాలెంలో బండలాగుతున్న ఎడ్లు

కోలాహలంగా బండలాగుడు పోటీలు

ప్రజాశక్తి-పర్చూరు: పర్చూరు మండలం అన్నంభొట్లవారిపాలెంలో ఎడ్ల బలప్రదర్శన పోటీలు కోలాహలంగా జరుగుతున్నాయి. 3 విభాగాలలో ఆవుల అందాల పోటీలు నిర్వహించగా రెండు పళ్ల విభాగంలో కొల్లిపరకు చెందిన హర్షవర్ధన్‌రెడ్డి, పాల పళ్ల విభాగంలో దేవరపల్లికి చెందిన ముప్పాళ్ల నాగేశ్వరరావుల ఆవులు ప్రథమ బహుమతిని గెల్చుకున్నాయి. ప్రతి విభాగంలో 4 బహుమతులు గెలుపొందిన ఆవుల యజమానులకు అందజేశారు. ఆ గ్రామంలోనే రెండు చోట్ల ఎడ్ల బలప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నారు. గొట్టిపాటి మెమోరియల్ క్రీడా ప్రాంగణంలో సోమవారం ఆరుపళ్ల విభాగంలో 13 జతల ఎడ్లు పాల్గొన్నాయి. 12 క్వింటాళ్ల బరువున్న బండను 15 నిమిషాలలో లాగిన ఎడ్లకు ప్రథమ బహుమతి లభించింది. సోమవారం జరిగిన బండ లాగుడు పోటీలో పల్నాడు జిల్లా పురుషోత్తమపట్నంకు చెందిన సత్తార్ ఎడ్ల జత 15,327 అడుగులు దూరం లాగి సత్తాచాటింది. కృష్ణా, గుంటూరు, ప్రకాశం, రాయలసీమ, తెలంగాణ జిల్లాల నుంచి ఎడ్లు పాల్గొన్నాయి. గోరంట్ల రత్తయ్య క్రీడా ప్రాంగణంలో బల ప్రదర్శన పోటీల్లో సేద్యపు విభాగంలో 16 జతలు పాల్గొన్నాయి. 20 నిమిషాల్లో 14 క్వింటాళ్ల బండను లాగాల్సి ఉంది. పోటీలను తిలకించేందుకు ఇతర జిల్లాల నుంచి, ఇతర రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున ప్రజలు వస్తున్నారని తెలి పారు. ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు ఈ నెల 19వ తేదీ వరకు జరుగు తాయని నిర్వాహకులు గోరంట్ల భాస్కర్‌రావు, కొనకంచి సుబ్బారావు తెలిపారు.



ప్రథమ బహుమతి అందజేస్తున్న దృశ్యం, చిత్రంలో మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

టిడిపి ఆధ్వర్యంలో ఎడ్ల పోటీలు

ప్రజాశక్తి-మార్కాపురం: సంక్రాంతి సందర్భంగా మార్కాపురం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం రాష్ట్ర స్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు నిర్వహించారు. ఈ ఎడ్ల పోటీలు తిలకించేందుకు ప్రజలు వేలాదిగా తరలివచ్చారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి కడప జిల్లా కాశినాయన మండలం, అనువారు పల్లికి చెందిన శీలం జగన్మోహన్‌రెడ్డి ఎద్దులు సాధించాయి.

ఘనంగా కనుమ పండుగ

ప్రజాశక్తి-అద్దంకి

అద్దంకి ప్రాంతంలో సోమవారం కనుమ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోసంరక్షణ సమితి, రోటరీక్లబ్ ఆఫ్ సింగరకొండ, హరహర గోకుల సంక్షేమ సంస్థలు సంయుక్తంగా గోసేవా కార్యక్రమం నిర్వహించారు. అర్చకస్వాములు వెంకటాచారి శాస్త్రోక్తంగా పురుషులు, మహిళల చేత పూజా కార్యక్రమం చేయించారు. వక్తలు కనుమ పండుగ గూర్చి, రైతు నేస్తం వృషభాలు, గోశాల ప్రాధాన్యత గూర్చి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సందిరెడ్డి శ్రీనివాసరావు, పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, చుండూరి మురళీ సుధాకర్, పిఎల్‌వి నరసింహారావు, గొట్టిపాటి సత్యనారాయణ, మలాది శ్రీనివాసరావు, తమ్మన శ్రీనివాసరావు, ఓరుగంటి ప్రసాదు, గార్లపాటి శ్రీనివాసరావు, లక్కరాజు శ్రీనివాసరావు, చప్పిడి వీరయ్య, కరి రామయ్య, పుట్టంరాజు సాయి, చాగంటి శేషారెడ్డి, నర్రా గోపాల్, నాగసూరి సుబ్బారావు, మన్నం త్రిమూర్తులు, లాయర్ శ్రీనివాసరావు, దేసు పద్మేష్, గుళ్ళపల్లి సుబ్రహ్మణ్యం, గోనుగుంట సుబ్బారావు, అడిత్తి రామారావు, వడ్లవల్లి ఆంజనేయులు, జవ్వాజి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

చీరాల: కనుమ పండుగను పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక నల్ల గాంధీ బొమ్మ సెంటర్లో ఉన్న మహాలక్ష్మి అమ్మవారి మందిరం వద్ద సామూహిక గోపూజ కార్యక్రమం సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ గోపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాడరేవు రామానంద సరస్వతి స్వామీజీ హాజరై తొలి గోపూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆలయంలో పలు ప్రత్యేక పూజా కార్యక్రమాలను జరిపించారు. ఈ నేపథ్యంలో ఆవులకు ఎలాంటి వ్యాధులు సోకకుండా ఉండేందుకు ఏర్పాటు చేసిన వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని గుమ్మా బాలాజీ పర్యవేక్షించారు. అనంతరం భక్తులు తీసుకువచ్చిన 50 ఆవులకు గో పూజలు చేశారు. పూజల అనంతరం ఆవులకు దాణా సమర్పించి, గోవు యజమానులకు పాల గిన్నెలను బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ మహాలక్ష్మి అమ్మ వారి కమిటీ సభ్యులు ఎంజీ శంకరరావు, శాంతి రమేష్ బాబు, ఇందేటి వాసుబాబు, కొమ్మనబోయిన లక్ష్మణరావు, చందనం రాము, ఆశ్రమ మేనేజర్ సురేష్, హిందూ ధర్మ పరిషత్ అధ్యక్షులు బుర్ల రాము పలువురు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-చీమకుర్తి

స్థానిక గాంధీ నగర్, నెహ్రూ నగర్, చిన్నరస్తా, క్రిస్టియన్ పాలెం తదితర ప్రాంతాలలో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏఈ శ్రీనివాసరావు తెలిపారు. ఆయా ప్రాంతాలలో మెరుగైన విద్యుత్ సరఫరా కోసం స్తంభాలు మార్పిడి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వినియోగదారులు సహకరించాలని మనవి చేశారు.

టోల్ ప్లాజా వద్ద హెల్మెట్లు పంపిణీ చేస్తున్న ఎస్ఐ నాగ శివారెడ్డి

వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ

ప్రజాశక్తి-సంతమాగులూరు

మండలంలోని ఏల్చూరు టోల్ ప్లాజా వద్ద సోమవారం నామ్ ఎక్స్ ప్రెస్ హైవే వారి ఆధ్వర్యంలో జరిగిన హెల్మెట్ల పంపిణీ కార్యక్రమంలో ఎస్ఐ నాగశివారెడ్డి పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు ప్రయాణం చేసేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని తెలియజేశారు. ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా ద్విచక్ర వాహనదారులే రోడ్డు ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్నారని ఆయన తెలిపారు. హెల్మెట్ ధరించినట్లయితే ప్రమాదం నుంచి బయట పడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నామ్ ఎక్స్‌ప్రెస్ హైవే అధికారులు, సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం : అంజిరెడ్డి

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పరిపాలన జరుగుతోందని, ప్రతిపక్షనేత చంద్రబాబు నాయుడుకి ప్రజల ప్రాణాలంటే లెక్కలేదని వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి రొండా అంజిరెడ్డి తెలిపారు. వైసిపి జిల్లా కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అంజిరెడ్డి మాట్లాడారు. ప్రజల రక్షణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 1ని తీసుకొచ్చినట్లు తెలిపారు. దాన్ని ప్రతిపక్షాలు తప్పుపట్టడం దురదృష్టకరమన్నారు. చంద్రబాబునాయుడి ప్రచార పిచ్చికి కందుకూరు, గుంటూరు సభల్లో 11మంది ప్రాణాలు బలిఅయినట్లు తెలిపారు. అలాంటి ఘటనలు నివారించడానికే ప్రభుత్వం జోవో నంబర్ 1ని తీసుకొచ్చినట్లు తెలిపారు. ప్రతిపక్షాలు ఎన్ని అసత్య ప్రచారాలు చేసినా 2024 ఎన్నికల్లో మరో సారి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారం లోకి రావడం ఖాయమని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హుల చెంతకు చేరుతున్నాయని చెప్పారు. మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో రానున్న ఎన్నికల్లో జిల్లాలోని ఎనిమిది స్థానాల్లోనూ వైసిపి విజయ ఢంకా మోగించనుందన్నారు. ఒంగోలు నియోజకవర్గంలో బాలినేని శ్రీనివాసరెడ్డి చేపడుతున్న గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల్లో విశేష స్పందన వస్తోందని పేర్కొన్నారు. అది చూసిన టిడిపి నాయకులు మతి భ్రమించి అవాకులు చవాకులు పేలుతున్నారని ఆయన ఆరోపించారు.

గద్దలగుంట అభివృద్ధికి కృషి : బాలినేని

విజేతలకు బహుతులు అందజేస్తున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

గద్దలగుంటతో తనకు ఎంతో అనుబంధం ఉందని, తన బాల్యమంతా ఈ ప్రాంతంలోనే గడిచిందని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి తెలిపారు. గద్దలగుంట గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో 21వ వార్షికోత్సవ సంక్రాంతి సంబరాలు ఘనంగా ముగిశాయి. సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లోని విజేతలకు ఆదివారం రాత్రి బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. గద్దలగుంట శాశ్వత అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. త్వరలోనే రూ.10లక్షల వ్యయంతో మహిళా భవన్‌కు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. గద్దలగుంటలో ప్రతి సంవత్సరం గ్రామీణ వాతావరణంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. సభకు కమిటీ అధ్యక్షుడు ఒగిరాల రాధాకృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో 32వ డివిజన్ కార్పొరేటర్ తాడి కృష్ణలత, నగర డిప్యూటీ మేయర్ వేమూరి బుజ్జి, ప్రసన్న చెన్నకేశవ స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ ఈదుపల్లి గురునాధరావు, సభ్యులు కుర్రా ప్రసాద్‌బాబు, డాక్టర్ కొల్లా నాగేశ్వరరావు, కాపు కళ్యాణ మండలం చైర్మన్ టివి.రాంగారావు, రాష్ట్ర విద్యుత్తు ఉద్యోగుల సంఘం నాయకులు టంగా సాంబశివరావు, కమిటీ సభ్యులు ఆరిగ శ్రీనివాసరావు, ఈదుపల్లి అంకబాబు, కాటా నాగేశ్వరరావు, ఈదుపల్లి కోటేశ్వరరావు, చిట్టెం వెంకటేశ్వర్లు, తోటకూర చైతన్య, మలిశెట్టి రాజేంద్రప్రసాద్, దండే వెంకటేశ్వర్లు, ఉమ్మడి శెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

నిత్యావసరాలు అందజేత

ఒంగోలు కలెక్టరేట్ : జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.శీనారెడ్డి పుట్టినరోజు వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కర్నూల్ రోడ్డులోని సూర్య వికలాంగుల చారిటబుల్ ట్రస్ట్‌లో 40 మంది పిల్లలకు అన్నదానం చేశారు. సుహరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సుహరి ఫౌండేషన్ అధినేత సాధనాల సురేష్ బాబు, బండారుపల్లి రవితేజ, బొడ్డు సురేష్ బాబు, దాసరి శ్రీనివాస్, కళ్యాణి, ఖాదర్ బాషా, కొల్లా ప్రవీణ్, అక్షరం సంచిక ఎడిటర్ సుబ్బారావు, మాల్యాద్రి, షిరిడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

డ్వామా పీడీ శీనారెడ్డికి శుభాకాంక్షలు చెబుతున్న దృశ్యం

పంటలను పరిశీలిస్తున్న వలేటి కృష్ణయ్య

దాచూరి రామిరెడ్డి సేవలు చిరస్మరణీయం

పిడిఎఫ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వర రెడ్డి



మాట్లాడుతున్న మీగడ వెంకటేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-పొదిలి

ఉపాధ్యాయలోకానికి యుటిఎఫ్ వ్యవస్థాపకులు దివంగత దాచూరి రామిరెడ్డి అందించిన సేవలు చిరస్మరణీయమని తూర్పు రాయలసీమ పిడిఎఫ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. యుటిఎఫ్ పొదిలి డివిజన్ ఆధ్వర్యంలో దాచురి రామిరెడ్డి 85వ జయంతి జిల్లా కార్యదర్శి షేక్ అబ్దుల్ హై అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ దాచూరి రామిరెడ్డి అప్పటి చారిత్రక అవసరాల కోసం అన్ని కేడర్ల ఉపాధ్యాయులను కలిపి ఒకే సంఘంగా ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్)ను స్థాపించారన్నారు. ఆయన సంఘంలో రాష్ట్ర అధ్యక్షుడిగా ఉంటూ 1982 తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థిగా గెలుపొందారన్నారు. ఆయన చేపట్టిన ఉద్యమాలు, పోరాటాల ఫలితంగా ఉపాధ్యాయులకు రీ గ్రూపింగ్ స్కేల్ వలన ఆటోమేటిక్ అడ్వాన్స్మెంట్ స్కీమ్ అమలులోకి వచ్చిందన్నారు. దాచూరి దూర దృష్టితోనే ప్రకాశం జిల్లాలో కుటుంబ సంక్షేమ పథకం అమలులోకి తెచ్చారు. అధ్యాపక దర్శిని, ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పత్రికలను ఉపాధ్యాయులకు అందజేసి సవ స్యలపై ఎప్పటికప్పుడు గుర్తిం చేవారన్నారు. రీ గ్రూపింగ్ స్కేల్ అమల్లోకి రావడం ద్వారా సాధారణ ఉపాధ్యాయుడు జీతం రూ.530 నుంచి రూ.10 వేల వరకూ పెరిగిందన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్‌గా చప్పిడి వెంగయ్య ఉన్న సయమంలో డ్యూటీ సర్టిఫికెట్ ఉంటే ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించే పద్దతిని తీసుకొచ్చినట్లు తెలిపారు. దీనిపై దాచూరి స్పందించి పికెటింగ్ ఏర్పాటు చేసి జిల్లా పరిషత్ కార్యాలయాన్ని ముట్టడించడంతో ఈ విధానాన్ని రద్దు చేసినట్లు తెలిపారు. రామిరెడ్డి 16 సంవత్సరాల సర్వీస్ ఉన్నప్పుడే రాజీనామా చేసి ఎమ్మెల్సీగా గెలుపొందినట్లు తెలిపారు. ఐక్య పోరాటాల ఫలితంగా స్పెషల్ విద్యా వాలంటీర్లను మండలాల కార్యాలయాల్లో పోస్టింగ్ ఇచ్చినప్పుడు వారికి ట్రైనింగ్ ఇప్పించి పాఠశాలలో ఉద్యోగం కల్పించిన ఘనత యుటిఎఫ్‌కు ఉందన్నారు. టిటిసి చేసిన ఉపాధ్యాయులకు బిఇడి అర్హత లేకున్నా స్కూల్ అసిస్టెంట్ క్యాడర్ (ఎల్ఎఫ్ఎల్ హెచ్‌ఎం) కల్పించే విషయంలో దాచూరి పాత్ర కీలకమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నేడు సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయులకు ఖచ్చితమైన ప్రమోషన్లు ఇవ్వకుండా రూ.2, 500 అలవెన్స్ ఇచ్చి ప్రమోషన్ ఆపడం దుర్మార్గమని తెలిపారు. జీవో నెంబర్ 117 ద్వారా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 53 వేల ఉపాధ్యాయ పోస్టులు రద్దు కానున్నట్లు తెలిపారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ అబ్దుల్ హై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ ప్రకారం సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షను పునరుద్ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు డిప్యూటీ డిఇఒ బి. లక్ష్మయ్య, పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షుడు ఎ.బాదుల్లా, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు బి. బుజ్జిబాబు, కుటుంబ సంక్షేమ పథకం డైరెక్టర్ చవళం వెంకటేశ్వర్లు, యుటిఎఫ్ పొదిలి మండల అధ్యక్షుడు బాల కాశిరెడ్డి, పెన్షనర్ల అసోసియేషన్ సెక్రెటరీ మదార్ వలి, ట్రెజరర్ సుబ్బారావు, హబీబుల్లా ఫౌండేషన్ చైర్మన్ కరీముల్లా బేగ్, నాసర్ మహమ్మద్, శ్రీనివాసులు రెడ్డి, జిలాని భాషా, బుదాల దేవప్రసాద్, వేమూరి శ్రీనివాసులు, తుళ్లూరి శ్రీనివాసులు, గంటా ఆంజనేయులు రెడ్డి, అనిశెట్టి రామాంజనేయులు, వి.సుదర్శన్ రెడ్డి, వై.హరిబాబు పాల్గొన్నారు.

కౌలు రైతులను ఆదుకోవాలి

రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వలేటి కృష్ణయ్య

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

తుఫాన్ కారణంగా పంటలు దెబ్బతినడంతో అధికశాతం కౌలు రైతులు నష్టపోయినట్లు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వలేటి కృష్ణయ్య తెలిపారు. మండల పరిధిలోని కొణికి శివారు ప్రాంతమైన కట్టావారిపాలెం, నలతోటివారి పాలెంలలో వర్షాలకు దెబ్బతిన్న మిర్చి పంటలను కృష్ణయ్య సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక శాతం కౌలు రైతులు భారీగా పెట్టుబడులు పెట్టి నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కౌలు రైతులకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకుడు వై. సిద్దయ్య, కౌలు రైతుసంఘం నాయకుడు ఎన్. భానూప్రసాద్, డాక్టర్ మంచాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పేస్ విద్యార్థులకు బంగారు పతకాలు

ప్రజాశక్తి-టంగుటూరు

పతకాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న అధ్యాపకులు

స్థానిక పేస్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో నిర్వహించిన వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ తెలిపారు. ఈనెల 7, 8 తేదీలలో రాజాం జిఎంఆర్ఐటి కళాశాలలో జెఎన్‌టియుకె పరిధిలో పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్ పోటీల ఎంపికలు నిర్వహించారు. ఈ ఎంపికలలో పేస్ కళాశాల సిఎస్ఇ ప్రథమ సంవత్సరం చదువుతున్న ఎం.కావ్య 52 కిలోల పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో ప్రతిభ చూపి బంగారు పతకాలు సాధించింది. సిఎస్ఐటి ద్వితీయ సంవత్సరం చదువుతున్న వినయ్ 105 కేజీల విభాగంలో కాంస్య పథకం సాధించాడు. పతకాలు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, పిన్సిపల్ జవివె.మూర్తి, ఎఒ రమణబాబు, స్టూడెంట్స్ డీన్ ఎఫైర్ వీరాంజనేయులు, సిఎస్ఐటి విభాగాధిపతులు రవీంద్ర, సురేష్ బాబు, ఫిజికల్ డైరెక్టర్లు మధుబాబు, రాజు, రవి, జె నాసరయ్య తదితరులు అభినందించారు.